SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

304086

ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

ఆంధ్రపత్రిక

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి బుధవారం
క్రొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో
తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది
తప్పక చదవండి

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం శ్రీ జయ విజయవాడ మంగళవారం 4—1—1972 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 58 సంచిక 271 6 పుటలు వెల 16 పైసలు ఎక్స్‌ప్రెస్ డ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

బేషరతుగా షేక్ ముజిబుర్ రహమాన్ విడుదల

కరాచీ సభలో భుట్టో ప్రకటన

షేక్ పిడుదలకు సభలో పాలొన్న అశేష ప్రజానీకం ఏకగ్రీవ మోదం

న్యూఢిల్లీ, జనవరి 3 :

షేక్ ముజిబుర్ రహమా ను బేషరతుగా విడుదలచేస్తున్నట్లు పాకిస్తాన్ అధ్యక్షుడు జుల్ఫికర్ అలీ భుట్టో నేడు ప్రకటించారు.



"అవును, ఈమధ్య ఆయన విమోదకాక ఆకాశంలోనే క్కువ విహరిస్తున్నట్టు న్నారు."

కరాచీలో జరిగిన బహిరంగసభలో శ్రీ భుట్టో తను ప్రకటన చేయబోయేముందు, సదస్యుల అనుమతి కొరకు వారు షేక్ విడుదలకు "ఏకగ్రీవంగా అంగీకారం" తెలిపారని పాకిస్తాన్ రేడియో తెలియజేసింది.

ప్రపంచ అభిప్రాయాన్ని గౌరవించి మేము షేక్‌ను విడుదల చేస్తున్నామని, లాగే ప్రపంచాభిప్రాయాన్ని గౌరవించి భారత్‌కూడా తాము ఆక్రమించుకున్న పాకిస్తానీ భూభాగాలను వదలి పోగలదని ఆశిస్తున్నామని శ్రీ భుట్టో పేర్కొన్నారు.

బంగ్లాదేశ్ ప్రజలకు తిరుగులేని నాయకుడు వంగ బంధువు షేక్ ముజిబుర్ రహమాన్. గత మార్చి 26వ తేదీ రాత్రి 1 గంటకు అనగా బంగ్లాదేశ్‌పై పాకిస్తానీ సైనిక దమనకాండ ప్రారంభమైన నాలుగు గంటల తరువాత అరెస్టయినారు.

ఆయనను పాకిస్తాన్ తీసుకుపోయి, ఒక అజ్ఞాత జైలులో ఉంచారు. పాకిస్తాన్ అధ్యక్షుడుగా, సైనిక శాసనం ప్రధానాధికారిగా శ్రీ భుట్టో అధికారం స్వీకరించేవరకు ఆయనను జైలులోనే ఉంచి, ఆ తర్వాత విడుదల చేసి, గృహ నిర్బంధంలో ఉంచడం జరిగింది.

చాలాకాలం వరకు షేక్ జాడ ఎవరికీ తెలియరాలేదు. ఆయన ఉనికిని గురించి పరస్పర విరుద్ధమైన వార్తలు వచ్చాయి. షేక్‌పై రహస్య విచారణకు అప్పటి అధ్యక్షుడు యాహ్యాఖాన్ ఉత్తర్వులు చేశారని వార్తలు రాగా, యావత్ప్రపంచం యాహ్యాఖాను చర్యను ఖండించడం జరిగింది.

బంగ బంధువు తరఫున వాదించడానికి సైనిక పాలకులు ఒక న్యాయవాది— శ్రీ ఎ. కె. బ్రోహి—ని నియమించినప్పటికీ, షేక్‌ను కలుసుకొనడానికి ఆయనకు అనుమతి ఇచ్చారో లేదో ఖచ్చితంగా తెలియరాలేదు.

బంగ్లాబంధు ముజిబుర్ రహమాన్‌ను విడుదల చేయాలన్న ప్రపంచ వ్యాప్తమైన కోర్కెకు భారత్ అగ్రగామిగా నిలచింది. ఆయనను విడుదల చేయడానికి జనరల్ యాహ్యాఖాన్‌ను ఒప్పించవలసిందని, గత నవంబర్‌లో తాము పందర్శించిన వివిధ దేశాల నాయకులకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి విజ్ఞప్తి చేశారు.

బంగ్లాదేశ్ విముక్తమైన తర్వాత కూడ కొత్త రిపబ్లిక్ అధ్యక్షుని విడుదల కోసం భారత్ యితర దేశాలతో సంప్రదిస్తూనే వున్నది.

షేక్‌ముజిబుర్‌రెహమాన్ పాకిస్తాన్ విడిచి స్వదేశానికి పోవడానికి అనుమతించబడుతుందో లేదో నేడు శ్రీ భుట్టో చేసిన ప్రకటన స్పష్టం చేయలేదు.

శాంతికి దోహదు

ముజిబుర్ విడుదలపై హుస్సేన్ అలీ హర్షం

కలకత్తా, జనవరి 3: కలకత్తాలో బంగ్లాదేశ్ రాయబార కార్యాలయం అధినేత శ్రీ హుస్సేన్ అలీ, షేక్ ముజిబుర్‌రెహమాన్‌ను బేషరతుగా విడుదల చేయడంపై వ్యాఖ్యానిస్తూ, "ఇది శాంతికి దోహదం చేసే అద్భుతమైన వార్త"అని అన్నారు.

మా ప్రియతమ నాయకుడు నిర్బంధంగా విడుదలయ్యారని విని మేము ఎంతో సంతోషించాము. 750 లక్షల మంది బంగ్లాదేశ్ ప్రజలను నడిపించేందుకు మా నాయకుడు అనతి కాలంలోనే మా మధ్య వుండగలరని ఆశిస్తున్నాను. అందుకు భగవంతుని ప్రార్థిస్తున్నాను"అని శ్రీ అలీ అన్నారు.

కరుణానిధి

మద్రాసు, జనవరి 3 : బంగ్లాదేశ్ విముక్తి అయింది. ఇప్పుడు బంగ్లాదేశ్ సింహం కూడా విముక్తి చెందినది" అని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి షేక్ ముజిబుర్‌రెహమాన్ విడుదలపై వ్యాఖ్యానించారు.



షేక్ ముజిబుర్ రహమాన్

ఎన్నికలలో తిరిగి పోటీకి నిక్సన్ నిర్ణయం

వాషింగ్టన్‌లో ప్రకటన : నవంబరునాటికి వియత్నాంనుంచి సేనలు పూర్తిగా తొలగింపు

వాషింగ్టన్, జనవరి 3: అమెరికా అధ్యక్ష పదవికి నవంబరులో జరిగే ఎన్నికలలో తాను మళ్లీ పోటీ చేయదలచానని, అప్పటికి వియత్నాం లోని అన్ని అమెరికన్ దళాలను ఉపసంహరించగలనని శ్రీ నిక్సన్ నేడిక్కడ ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో చెప్పారు.

ప్రపంచ సమస్యలపై అడిగిన ప్రశ్నలకు నిక్సన్ సమాధానాలు చెప్పారు.

ఉత్తర వియత్నాంపై గత వారంలో పెద్ద ఎత్తున విమాన దాడులు జరిగిన తర్వాత ఈ నెలాఖరు నుంచి వియత్నాం నుంచి ఉపసంహరించే తమ సేనల సంఖ్యను పెంచలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.

నవంబరులో జరిగే ఎన్నికల నాటికి వియత్నాం యుద్ధం నుంచి అమెరికా తప్పుకుంటుందా అని అడుగగా కమ్యూనిస్టుల నిర్బంధంలో గల అమెరికన్ యుద్ధ ఖయిదీల విడుదలపై ఈ విషయం ఆధారపడి వుంటుందని నిక్సన్ సమాధానమిచ్చారు.

అమెరికన్ యుద్ధ ఖయిదీల సమస్యపై చైనాతో చర్చలు జరుపుతున్నామని వచ్చే నెలలో తాను పీకింగ్ వెళ్లి నప్పుడు మళ్ళీ ఈ విషయాన్ని ప్రస్తావించగలనని ఆయన అన్నారు.

పశ్చిమాసియా పరిస్థితి ప్రస్తావించి ఇజ్రేల్‌కు ఫాంటమ్ జట్ ఫైటర్ విమానాలను సరఫరా చేయడానికి తాను సూత్రప్రాయంగా అంగీకరించానని అయితే ఎప్పుడు విమానాలను సరఫరా చేసేది చెప్పలేనని నిక్సన్ తెలిపారు.

అమెరికా అధ్యక్ష పదవి ఎన్నికలలో దేశ ఆర్థిక వ్యవస్థ సమస్యలు ప్రధానమైన ప్రచార సాధనం కాగలవని, ద్రవ్యోల్బణ స్థితిని మరింత తగ్గించడానికి ఈ యేడాదిలో తాను గట్టిగా కృషి చేయగలనని ఆయన అన్నారు.

ఇండో— చైనాలో అమెరికా దళాలపై దాడి చేస్తే ప్రతీకార చర్యలు తీసుకుంటానని ఇదివరకే హెచ్చరించానని, ఉత్తర వియత్నామ్ దళాల దాడులు పెరిగిన కారణంగానే దానిపై ఇటీవల విమాన దాడులు జరిపామని నిక్సన్ పేర్కొన్నారు.

స్వామీ రామానందతీర్థ తీవ్ర అస్వస్థత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 3 : వృద్ధకాంగ్రెస్ నాయకుడు స్వామీరామానందతీర్థ ఆరోగ్య స్థితి రోజు రోజుకూ క్షీణిస్తున్నట్లు తెలియవచ్చింది.

ఆయన చాలా కాలంగా తక్కువపోటు, మధుమేహం, మూత్రపిండాల అస్వస్థతతో బాధపడు తున్నారు. గత మూడు నెలలుగా ఆయన ఉస్మానియా ఆసుపత్రిలో మంచం పట్టివున్నారు.

చికిత్స అత్యుత్తమ స్థాయిలో జరుగుతున్నప్పటికీ ఆయన పరిస్థితి మెరుగు పడ లేదు.

ఎక్కిళ్ళ కారణంగ ఆయన పరిస్థితి నిన్న మరీ ఆందోళన కరమైందో పడ కొద్దిగా పరిస్థితి మెరుగుపడినట్లు ప్రస్తుత పరిస్థితి అంత పోలేదని భావించబడు తున్నది.

—:o:—

ఇస్మాయిల్ ఢిల్లీ పయనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 3 ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ తాత్కాలిక సంఘ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్‌ఇస్మాయిల్ యివాళ విమానంలో ఢిల్లీవెళ్ళారు

రాష్ట్ర శాసన సభకు మార్చిలో జరిగే ఎన్నికలకు అభ్యర్థులను నిర్ణయించే విషయంలోను, సంస్థ గత వ్యవహారాలను గూర్చి ఆయన ప్రధానమంత్రితోను, కాంగ్రెస్ అధ్యక్షులతోను, యితర కేంద్ర నాయకులతోను సమాలోచనలు జరుపుతారు

ఢిల్లీవెళ్లేముందు శ్రీ ఇస్మాయిల్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని కలిశారు. శ్రీ ఇస్మాయిల్ జనవరి ఆరవ తేదీన తిరిగి హైదరాబాద్ వస్తారు.

—:o:—

మైసూరు గవర్నరు

బెంగళూరు, జనవరి 3 : మైసూరు గవర్నరుగా శ్రీ ధర్మవీర పదవీకాల పరిమితి ఈనెల 23వ తేదీతో ముగుస్తుంది. కొత్త గవర్నరుగా శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా నియమితులైనట్లు తనకు అధికారిత్వా సమాచారం రాలేదని శ్రీ ధర్మవీర నేడు విలేకరులకు చెప్పారు. తానీ పదవిలో ఇంకా కొనసాగదలచలేదని శ్రీ ధర్మవీర కేంద్ర ప్రభుత్వానికి స్పష్టం చేశారు.

రాష్ట్రంలో పెచ్చెత్తిన పరిశ్రమల పెంపుదల

పారిశ్రామికులకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి : మరికొన్ని రాయితీలను యివ్వగలమని సూచన

మద్రాసు, జనవరి 3

ఆంధ్రప్రదేశ్‌లో పెచ్చెత్తిన పరిశ్రమలు పెంపొందించడానికి సంగుకు రావలసిందని, ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు పెట్టుబడిదారులకు విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర రాజ్య మండలి ఏర్పాటు చేసిన త్కారసభలో ప్రసంగిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో కొత్త పరిశ్రమలకు రాష్ట్ర ప్రభుత్వం పెక్కు రాయితీలను ప్రకటించి ఉన్నదని, మరికొన్ని రాయితీలు కావాలని పారిశ్రామికులు భావించినట్లయితే, నిజాయితీతోకూడిన సూచనలను పరిశీలించడం జరుగుతుందని, ఆయన తెలిపారు.

అదనపు రాయితీల అవసరమైనప్పుడు వాటిని మంజూరు చేయడం ప్రభుత్వానికి కష్టం కాదనే తాము నమ్ముతున్నామనిఆయన పేర్కొన్నారు.

రాష్ట్రం యిప్పుడు సత్వర పారిశ్రామికీకరణ సాధనకు అనువైన స్థితిలో ఉన్నదని, హైదరాబాద్‌లోను, పరిసరాలలోను పరిశ్రమలు నెలకొల్పబడుతున్నాయని శ్రీ నరసింహారావు తెలిపారు. అయితేపారిశ్రామికీకరణకు యింత వరకు ఖచ్చితమైన ప్రణాళిక ఏర్పడ లేదని, పరిశ్రమలకు పెట్టుబడులు తగినంతగా లభించడం లేదని ఆయన పేర్కొన్నారు. పెట్టుబడిదారులకు అవసరమైన విశ్వాసాన్ని స్పష్టించడం కేవలం ప్రభుత్వం, బ్యాంకుల వల్ల సాధ్యమయ్యే పనికాదని, సాహసించి పరిశ్రమలు స్థాపించి పెట్టుబడిదారులే ఆ విశ్వాసాన్ని సృష్టించాలని, ఆయన తెలిపారు.

సోమశిల ప్రాజెక్టును గురించి ప్రస్తావిస్తూ, ఈ ప్రాజెక్టును చేపట్టాలని ఆ ప్రాంతపు ప్రజలు నిరీక్షణంగా ఒత్తిడి చేస్తున్నారని, ముఖ్యమంత్రి అన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని లోతుగా పరిశీలిస్తున్నదని, అద్యతనభావిలో ఈ ప్రాజెక్టు వాస్తవరూపం ధరించగలదని తాము విశ్వసిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

ఆంధ్ర—తమిళనాడులను కలిపే బకింగ్‌హామ్ కాల్వ విషయం ప్రస్తావిస్తూ, ఈ కాల్వను ఉభయ రాష్ట్రాలు సంయుక్తంగా అభివృద్ధి చేయాలని, శ్రీ నరసింహారావు తెలిపారు. ఉభయ రాష్ట్రాల మధ్య కొంత సమస్యయేం ఉంటుందని తాము భావిస్తున్నామని, తగు సమయం వచ్చినప్పుడు తమ ప్రభుత్వం తమిళనాడు ప్రభుత్వంతో సంప్రదించగలదని, ఆయన వివరించారు.

రక్షణనిధికి 1 లక్ష విరాళం

రక్షణ నిధికి ఆంధ్రప్రదేశ్‌లోని టి. వి. ఎస్. గ్రూప్ కంపెనీల విరాళంగా లక్ష రూపాయల చెక్కు ముఖ్యమంత్రికి అందజేయబడింది.

హెచ్. ఎస్. సి. నకిలీ సర్టిఫికెట్ల చెలామణి

హైదరాబాద్‌లో ముగ్గురు అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 3: హెచ్. ఎస్. సి. నకిలీ సర్టిఫికేట్‌లు చెలామణి అవుతున్న ఉదంతం ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. నకిలీ సర్టిఫికెట్లను పంపిణీ చేస్తున్న ముఠాను పోలీసులు డిశంబరు 31న ఇక్కడ యాకుత్‌పురాలో అరెస్టు చేశారు.

మహమ్మద్ వహీయుద్దీన్ ఈ ముఠాకు నాయకుడుగా చెప్పబడుతున్నాడు. ఆతనితో మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్దనుండి వ్రాయకుండా ఉన్న సర్టిఫికేట్లు, మార్కుల జాబితా పత్రాలు, రబ్బరు స్టాంపులు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముషీరాబాద్ పోలీసులు ఈముఠాను పట్టుకున్నారు.

చిరంజీవి అనే వ్యక్తి (బి. అమృతరావు కుమారుడు) గత జులైలో ఇక్కడ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజిలో నకిలీ హెచ్. ఎస్. సి. సర్టిఫికెట్‌తో తన పేరును నమోదు చేశాడు. ముషీరాబాద్ పోలీసుల దర్యాప్తు ఫలితముగా నకిలీ సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ముఠా వెలుగులోనికి వచ్చింది.

భారత్‌లో చమురు శుద్ధి కర్మాగార స్థాపనకు ఇరాక్ తోడ్పాటు

న్యూఢిల్లీ, జనవరి 3 : భారత్‌లో చమురుశుద్ధి కర్మాగారం నెలకొల్పేందుకు 50 శాతం మొత్తం పెట్టుబడి పెట్టడానికి, భారత ముడిచమురు అవసరాలలో సగం తాను తీర్చడానికి ఇరాక్ సంసిద్ధతతెలిపింది.

భారత్‌కు ముడిచమురు సప్లయిని గురించి ఇరాక్ ప్రభుత్వముతో చర్చలు జరిపేందుకు గత వారము ఇరాక్ వచ్చిన భారత ఉన్నతాధికార ప్రతినిధివర్గానికి ఇరాక్ తన ప్రతిపాదన తెలియజేసింది.

భారత్‌కు 10 లక్షల టన్నుల ముడి చమురు విక్రయానికి ఇరాక్ ఇదివరకే తన సంసిద్ధత తెలిపింది. ఇప్పుడు ఈ చర్చల సందర్భములో ఈ పరిమాణం పెంచడానికి ఇరాక్ తన సంసిద్ధతనువ్యక్తపరచింది.

ఇరాక్ సప్లయి చేసే ముడిచమురు భారత చమురుశుద్ధి కర్మాగారాలకు తగినదని ప్రయోగాల వల్ల తేలింది.

12 న తెలంగాణా డి. సి. సి. ల సభలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 3: తెలంగాణా ప్రాంతంలోని గుర్తింపు పొందిన జిల్లా కాంగ్రెస్ సంఘాలన్నీ జనవరి 12న తమ తమ జిల్లా కేంద్రాలలో సమావేశమై రానున్న ఎన్నికలలో తమ తమ జిల్లాలనుంచి పోటీ చేసే అభ్యర్థుల విషయం పరిశీలించి సిఫార్సులు చేస్తాయి.

ప్రదేశ్ ఎన్నికల సంఘం నియమించిన పరిశీలకులు ఆ సమావేశాలకు హాజరవుతారు. జిల్లా కాంగ్రెస్ సంఘాల సిఫార్సులు జనవరి 15లోగా ప్రదేశ్ ఎన్నికల సంఘానికి అందవలసి వుంటుంది.

అగ్రరాజ్యాల పెత్తనం నుంచి విముక్తి : ఆసియా దేశాలకు ప్రధాని పిలుపు

చైనా, పాక్‌లతో భారత్ విభేదాలను స్వార్థానికి వినియోగించుకుంటున్న దేశాలపై విమర్శ

భువనేశ్వర్, జనవరి 3: అగ్రదేశాల పెద్దదేశాల పెత్తనం కింద అణగారిపోవడం కొనసాగాలా లేక తమ వజల సౌభాగ్యంకోసం, శాంతికోసం కృషి చేయాలా అన్న విషయం గురించి ఆసియా దేశాలు తీవ్రంగా ఆలోచించవలసిన సమయం సన్నమయినదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ పేర్కొన్నారు.

ఇక్కడ జరిగిన పెద్ద బహిరంగ సభలో శ్రీమతి ఇందిరాగాంధి ప్రసంగిస్తూ వందలాది సంవత్సరాలుగా ప్రపంచంలోని బలసంపన్న మైన దేశాలు ఆసియా, ఆఫ్రికా దేశాలను దుర్బలంగాను, అన్నైక్యంగాను, నిర్ధనికంగాను, పడేసి వుంచాయని ఈ పరిస్థితిని మార్చవలసిన సమయం ఇప్పుడు ఆసన్నమయినదని చెప్పారు.

పాకిస్తాన్, చైనాలతో భారత్ విభేదాలను సంపన్న దేశాలు తమ స్వార్థానికి ఉపయోగించుకొంటున్నాయని ఆమె అన్నారు.

పాకిస్తాన్ సైనిక ప్రభుత్వం అనుసరించిన తప్పు విధానాల మూలంగా దుర్బలంగాను అన్నైక్యంగాను వుండిపోయిన పాకిస్తాన్‌లోని ప్రజలపట్ల భారత్‌కు ఏ విధమయిన శత్రుభావం లేదని ఆమె చెప్పారు.

భారతదేశం సరిఅయిన మార్గాన్ని అనుసరించడం వల్ల దేశం సమైక్యంగాను, పటిష్టంగాను తయారయినదని ఆమె అన్నారు.

పేదరికం మూలంగా ఆసియా, ఆఫ్రికా దేశాలు ఇప్పటికీ ఇబ్బందులు పడుతున్నాయని, ఈ బడుగు దేశాలు శతాబ్దాల తరబడి తమ తమ సొంత సమస్యలను కలిగి వున్నాయని శాంతి, సౌభాగ్యాల దృష్ట్యా అవగాహన ద్వారా ఈ సమస్యలను పరిష్కరించుకోవడం సాధ్యపడి వుండేదని శ్రీమతి గాంధి చెప్పారు.

ప్రజల ఐకమత్యం ద్వారా భారతదేశం కొంత విజయాన్ని సాధించినదని, సామ్యవాదం, లౌకికతత్వం సిద్ధాంతాలను అనుసరించడం ద్వారా ఈ ఐక్యత సాధ్యమయిందని ఆమె అన్నారు. అంతే కాకుండా భారతదేశంలోని ప్రజలందరికీ కుల, మత, భాషా విభేదాలేకుండా సమాన హక్కులు అభినన్నాయని ఆమె చెప్పారు.

భారత్— సోవియట్ ఒప్పందం మూలంగానే భారతదేశం ఇటీవలి యుద్ధంలో విజయాన్ని సాధించినదని చెప్పడం పొరబాటని ఆమె అన్నారు. కష్ట కాలంలో ఆదుకొన్న సోవియట్ యూనియన్‌కు ఇతరమిత్రరాజ్యాలకు భారత్ ఋణపడి వున్నదనడంలో సందేహం లేదని, కాని దేశం విజయానికి అసలు కారణం సరి అయిన పంథాలో నడవడానికి మనం నిరంతరం కృషి చేయడమేనని ఆమె అన్నారు.

ఫిలిప్పీన్స్‌లో రెండు ప్రమాదాలు: 48 మంది మరణం

మనిలా, జనవరి 3: ఉత్తర ఫిలిప్పీన్స్‌లో గత వారాంతంలో జరిగిన రెండు ప్రమాదాలలో మొత్తం 48 మంది చనిపోయ్యారని, 30 మంది గాయపడ్డారని మరో 20 మంది మునిగిపోయ్యారని తెలుస్తున్నది.

గత శనివారం నాడు ప్రయాణికుల బస్సు మనిలాకు 416 కిలో మీటర్ల దూరంలో గల కొండ రాష్ట్రంలో ఒక లోయలో పడిపోవటం వల్ల 27 మంది చనిపోయ్యారు. 30 మంది గాయపడ్డారు.

ఆదివారం నాడు ఇసబేలా రాష్ట్రంలో ఒక నావ మునిగిపోవటంవేత 21 మంది మునిగిపోయ్యారు.21మందికనబడకుండాపోయ్యారు.

"ప్రత్యేక తెలంగాణ వాదాన్ని విడనాడిమట్లు మేము చెప్పలేదు"

మంత్రి మదన్‌మోహన్ ప్రకటన : ప్రత్యేక రాష్ట్రంవల్లనే ఐక్యత : శ్రీ అంజయ్య వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 3 : ప్రత్యేక తెలంగాణావాదాన్ని విడనాడినామని అనడం సరి కాదు. దురదృష్టవశాత్తు మన కోరికను కేంద్రం ఆమోదించలేదు. తెలంగాణాకు షట్పూత్ర ప్రణాళిక త్రికరణశుద్ధిగా అమలు జరుగుతుందని ఆశిస్తున్నాను అని సాంకేతిక విద్య, యువజన వ్యవహారాల మంత్రి శ్రీ ఎ. మదన్‌మోహన్ వక్కాణించారు.

నిన్న సాయంకాలం ఇక్కడ తనకు జరిగిన ఒక సత్కార సభలో శ్రీ మదన్‌మోహన్ ప్రసంగిస్తూ, తెలంగాణ సమస్యల పరిష్కారబాధ్యత ఇప్పుడు తెలంగాణా ప్రజల నుంచి ప్రధానమంత్రికి బదిలీ అయిందని అన్నారు.

ఈ సభలోమంత్రి శ్రీ మదన్‌మోహన్‌కు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అడ్‌హాక్ సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ టి. అంజయ్యగార్లను సత్కరించారు.

శ్రీ మదన్‌మోహన్ సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ ఒక సమస్యపై ఎప్పుడూ విభిన్నాభిప్రాయాలు ఉంటాయని అన్నారు.మొత్తం పరిస్థితి అందనా మేరకొని అభిప్రాయాలకు, నిర్ణయాలకు రావలసి ఉంటుందని అన్నారు. నిర్ణయాలనుబట్టి అనుసరించే మార్గాలు వేరు కావచ్చునని చెప్పారు. ప్రత్యేక తెలంగాణా వాదాన్ని విడనాడినట్లు తాము చెప్పలేదని, అయితే విశ్వాసంలో తీవ్ర సంక్షోభం వచ్చినదని, సమస్య పరిష్కారానికి షట్పూత్ర ప్రణాళిక త్రికరణశుద్ధిగా అమలు జరిగేందుకు అవకాశం ఇవ్వాలని అన్నారు. సమస్య పరిష్కారానికి తమ శక్తికొలది పని చేస్తున్నామనిఅన్నారు.

తెలంగాణా ప్రజలు ప్రాంతీయ తత్వవాదులు కారని, ప్రాంతీయ తత్వాన్ని వారు ప్రతిఘటిస్తారని శ్రీ మదన్‌మోహన్ వివరించారు. ఇటీవల తాను ఆంధ్ర ప్రాంతంలో పర్యటించినప్పుడు ఈ విషయం తాము స్పష్టం చేశామనిఆయన అన్నారు. తెలంగాణాలోని సామాన్య ప్రజలపట్ల ఆంధ్ర ప్రాంతంలోని సామాన్య ప్రజానీకానికి ఎట్టి ద్వేషం లేదని ఆయన స్పష్టం చేశారు.

ఆంధ్రలోని సామాన్య ప్రజానీకం, మేధావులు తెలంగాణా ప్రజల కోరికలను అవగాహన చేసుకోగలరని శ్రీ మదన్‌మోహన్ ఆశాభావం వ్యక్తపరిచారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అడ్‌హాక్ సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ అంజయ్య మాట్లాడుతూ పూర్వ ప్రజాసమితి తెలంగాణా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరచిపోలేదని అన్నారు. తెలంగాణా, విదర్భ ప్రత్యేక రాష్ట్రాలుగా ఏర్పడితే భారతదేశ ఐక్యత మరింత దృఢ పడగలదని శ్రీ అంజయ్య విశ్వాసం వ్యక్తం చేశారు.

తెలంగాణా సమస్యలు పరిష్కారమయితేనే ఆంధ్రప్రదేశ్ సమగ్రత మనగలదని, లేనట్లయితే సమగ్రత కల కాగలదని ఆయన హెచ్చరించారు.

తెలంగాణా వ్యక్తి ముఖ్యమంత్రి అయినా తెలంగాణాకు న్యాయం జరుగకపోవడం విచార

(మిగత 4 వ పేజీలో)

జిల్లా గెజిటీర్లు తయారీ పూర్తి

రాజగోపాల్ ప్రకటన : 18 నెలల్లో ముద్రణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 3 : రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు జిల్లా గెజిటీర్లను తయారుచేయటం పూర్తి అయిందని వీటి ముద్రణ మరో 18 నెలల్లో ప్రారంభం కాగలదని జిల్లా గెజిటీర్ల సంపాదకుడు శ్రీ ఎం. వి. రాజగోపాల్ తెలియజేశారు.

కేంద్రప్రభుత్వం నిబంధనలను సడలించి ప్రయివేటు ముద్రణాలయాలలో గెజిటీర్లను అచ్చు వేయించడానికి తమకు అనుమతి ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి గెజిటీర్ కోసరం రు. 44000 లను కేంద్రప్రభుత్వముగ్రాంటుగా ఇచ్చింది.

రాష్ట్ర గెజిటీర్‌ను తయారు చేసే కార్యక్రమము ఇప్పుడు, చేపట్టినట్లు, ఈ పని ఈ సంవత్సరాంతానికి పూర్తికాగలదనీ ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమానికై సర్కారు జిల్లాలకు ప్రాంతీయ కార్యాలయాన్ని విజయవాడలోనూ, రాయలసీమకు ప్రాంతీయ కార్యాలయాన్ని అనంతపురంలోనూ, తెలంగాణా జిల్లాలకు ప్రాంతీయ కార్యాలయాన్ని వరంగల్‌లోనూ ఏర్పాటుచేసినట్లు, ఒక్కొక్క ప్రాంతీయ కార్యాలయానికి ఒక్కొక్క పరిశోధన అధికారిని నియమించినట్లు, వారు కలెక్టరు కార్యాలయాలలో పనిచేస్తున్నట్లు శ్రీ రాజగోపాల్ అన్నారు.

—:o:—

అన్నామలై విశ్వవిద్యాలయం సంఘటనలను దర్యాప్తు చేసిన న్యాయమూర్తి శ్రీ ఎన్. ఎన్. రామస్వామి తన నివేదికను తమిళనాడు ప్రభుత్వానికి సమర్పించారు.

యు. పి. స్టేట్ లాటరీ

17 వ డ్రా

తేది 1-1-72 నాడు లక్నోలో జరుపబడిన 5వ వీక్లీ డ్రా ఫలితము

1 వ బహుమతి రు. 15,000 మరియు ఒక స్మాటరు లేక రు. 330C(అన్ని సీరీస్‌కు సమానము.) N 762552

2 వ బహుమతి రు. 5000 మరియు ఒక రేడియో లేక ట్రాన్సిస్టర్ లేక రు. 500 అన్ని సీరీస్‌కు సమానము. P 207924

3 వ బహుమతి రు. 500 (ఒక్కొక్క సీరీస్‌లో రెండు)

M 583528 M 731946 N 932902 N 939737 O 023246 O 888303 P 274642 P 201585 Q 710237 Q 278926

4 వ బహుమతి రు. 100 (ఒక్కొక్క సీరీస్‌లో అయిదు.)

M 612998 M 135165 M 914639 M 344846 M 035616 N 523901 N 656388 N 333778 N 445249 N 305426 O 333925 O 031172 O 500019 O 924174 O 357644 P 053244 P 446585 P 345348 P 745696 P 919661 Q 203383 Q 779720 Q 463768 Q 744654 Q 800531

విజేతలు ప్రింటింగునకు ముందుగా వెలువడ్డ మొదటివి జాగ్రత్తగా పరిశీలించుకుంటే సరిపోతుంది. అలుసాటాడా యేకారణముచేతనాగాని టికెట్లు వెంబడ్డు (ప్రకటింపబడినయెడల అట్టివారికి ఉత్తరప్రదేశ్ స్టేట్ లాటరీ యింతమాత్రం బాధ్యత మోయదు.

డైరెక్టర్ ఆఫ్ స్టేట్ లాటరీస్, ఉత్తరప్రదేశ్.

ఉచితం! ఉచితం! ఉచితం!

తెల్లమచ్చలు

మా ప్రఖ్యాత ఆయుర్వేద ఔషధం మూడు రోజులలోనే మచ్చల రంగును మార్చివేసి మామూలు చర్మము యొక్క రంగుకు మార్చివేయును. స్వీకృత మందు (ప్రచారంకోసం ఉచితంగా యివ్వబడును. వెంటనే వ్రాయండి.

Nagina Chikitsalaya [NT]
P. O. Katri Sari (Gaya)

"ప్రతిభావంతమైన ఇంటర్‌మీడియట్ విద్యార్థులు" పేజీలో వున్నప్రకటన, అనేక లాటరీయత్నాలు ఇంటర్ పరీక్షలలో వివరములు వ్రాసినారు. దీనివలన వారాలమంది నెలకు వేలకు వేలు సంపాదించుచున్నారు. దీనియందు 224 పుటలు గలవు. వెల: రు. 10 పరిమాణము 464 పుటలు వెల రు. 16. తపాలాఖర్చు 3—00.

Cottage Industry (AP-22) P B,No. 1262 Anguri Bagh Market. Delhi-6

25 వ డ్రా

రాజస్థాన్ స్టేట్ లాటరీస్

రోజువారీ డ్రా పతితములు

డ్రా తేది : 31—12—1971

1 వ బహుమతి రు. 4,000/—

A 351797

రు. 500 వంతున 9 బహుమతులు

B 360967 C 116806 D 285297 E 483806 F 584656 G 563479 H 230766 J 490864 K 343110

ఇతర సీరీస్‌లోగల పై నెంబర్లకు ఒక్కొక్కటి రు. 50 వంతున 90 కన్సోలేషన్ ప్రైజులు

డైరక్టర్ స్మాల్ సేవింగ్స్ & స్టేట్ లాటరీస్, రాజస్థాన్, జైపూరు.

శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవస్థానం, శ్రీశైలం

Rc. A2-6781/70 Dt. 12-12-71.

వేలము నోటీసు

ఆంధ్రప్రదేశ్ ఎండోమెంట్సు కమీషనరుగారు, ఆమోదించి, ఉత్తరవు యీయబడిన షెడ్యూలు దాఖలాభూమిని ఆత్మకూరు సబ్‌తా: రామాపురం గ్రామములో వేలంపాట పద్ధ 21—2—72 తేదీన సా: 3—00 లకు దేవాలయాన్ద వేయబడిన తేదీలోగాని, పై వివరించిన దేవస్థానము కార్యనిర్వహణాధికారిచే, కర్నూలు జిల్లా, ఎండోమెంట్సు అసిస్టెంటు కమిషనరు గారి సమక్షమున బహిరంగ వేలములో అమ్మకము జరుపబడును.

షెడ్యూలు

భూమివున్నట్టి గ్రామము, తాలూకా	సర్వే నెంబరు	విస్తీర్ణము	సరిహద్దులు
రామాపురం, ఆత్మకూరు తాలూకా, కర్నూలు జిల్లా.	225	ఎ—సెం. 1—59 తరి	ఉత్తరము : స. నెం. 236 లో తెలుగు పుల్లమ్మ మరియు గాల్ల మల్లయ్య భూమి. తూర్పు : స.నెం. 224 లో సుగులూరు ఆర్చిదు దక్షిణము : రస్తా & స.నెం. 227 భూశేష భూమి. పడమర : స.నెం. 226 యస్. పుల్లమ్మ.

విబంధన ప్రకారము ఎండోమెంట్సు కమీషనరు గారు ఆమోదించిన అమ్మకపు షరతులు వేలమునకు ముందుగా చదివి వినిపించబడును. అట్టి షరతులను ముందుగా వలయువారు కార్యనిర్వహణాధికారి గారికి వ్రాసి తెప్పించు కొనవచ్చును.

(సం.) బి. గోవిందరెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - ప్రజాపనుల శాఖ

టెండరు నోటీసు నెం. 3321 M

ఈ దిగువ మదహరించిన పనికి సీలువేసిన టెండర్లు గవర్నమెంటు అర్డరు నెం. యస్. యస్. 1077 తే 10—7—67 ది ప్రకారం రిజిస్టరు కాబడిన సంస్థలు మరియు క్లాస్ III కంట్రాక్టరుల నుండి నిర్ణీత ఫారములలో కోరబడుచున్నది.

సీలువేసిన టెండర్లు సూపరింటెండింగు ఇంజనీరు, పి.డబ్ల్యు.డి., వాల్తేరు సర్కిలు, విశాఖపట్నం—2 వారి కార్యాలయమునకు తే 12—1—72 ది సాయంకాలము గం 4—00 ల లోపుగా అందునట్లుగా పంపించవలెను. టెండర్లు అదేరోజున సాయంకాలము గం 4—30 లకు హాజరైన టెండరుదార్లు లేక వారి ఏజంట్లు సమక్షమున తెరువబడును.

టెండరు పత్రములు ఖరీదు (ప్రభుత్వ ఖజానాలో "పి.డబ్ల్యు.III అదర్ రెమి టెన్సెస్" హెడ్డులో తాండవా రిజర్వాయరు డివిజను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి.డబ్ల్యు.డి., తాండవా రిజర్వాయరు డామ్‌సైటు (పి.వో.) నర్సీపట్నం తాలూకా, విశాఖపట్నం జిల్లా వారి ఖాతాకు జమపడునట్లుగా చెల్లించి, చలానాను పొందవలయును. చలానాను టెండరు పత్రములకొరకైన దరఖాస్తునకు తప్పనిసరిగా జతపరచవలెను. చలానా లేని దరఖాస్తులు గుర్తించబడవు. టెండరు పత్రముల కొరకు ఖరీదు మనియార్డరు, డిమాండ్ డ్రాఫ్టుల రూపములో అంగీకరించబడవు.

టెండరు పత్రముల ఖరీదు ఒకసారి చెల్లించినచో ఎట్టి పరిస్థితులలోనూ వాపసు యివ్వబడదు. టెండరుదార్లు వాటిని స్వయముగా మా కార్యాలయము నుండి అందుకొనుటకు తగు ఏర్పాట్లు చేసుకొనవలయును.

ధరావత్తు సొమ్ము డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో గాని (బెజరీ చలానా రూపములో గాని ఉండవలెను. ధరావత్తు సొమ్ము చలానా "రివెన్యూ డిపాజిట్" హెడ్డులో విశాఖపట్నం డివిజను, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. విశాఖపట్నం వారి ఖాతాకు జమపడునట్లుగా చెల్లించవలెను.

ఇన్‌కమ్‌టాక్స్ వెరిఫికేషన్ సర్టిఫికేట్ ధరావత్తు సొమ్మునకు చలానా, లేక డిమాండ్ డ్రాఫ్టు జతపరచని టెండర్లు తిరస్కరించబడవచ్చును.

ఏ ఒక్క టెండరుగాని లేక అన్ని టెండర్లు గాని ఏ కారణము తెలియచరుచకుండగనే తిరస్కరించుటకు సూపరింటెండింగు ఇంజనీరు, పి.డబ్ల్యు.డి., వాల్తేరు సర్కిలు, విశాఖపట్నం—2 వారికి సర్వ హక్కులు గలవు.

నం.	పని పేరు	ధరావతు సొమ్ము	కంట్రాక్టు పరము	పని పూర్తి చేయు గడువు	టెండరు ఫారము అమ్మకపు తేదీలు	టెండరు ఫారము స్వీకరించు తేదీలు	టెండరు ఫారము తిరిగి అప్పగించు తేదీలు
1.	విశాఖపట్నంజిల్లా, చింతపల్లి తాలూకా, సీలిపురం గ్రామమువద్ద పాట్టి పిట్ట వాగునకు అడ్డముగా రిజర్వాయరు నిర్మించుటకు (మిగిలిన పని పూర్తి చేయుటకు)	రు. 2000	రు. — అంచెం	6 నెలలు	రు. పై. 15—45	తే 6—1—72	తే 7—1—72 నుండి తే 11—1—72 వరకు

(సం) కె. జగన్నాథరావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
వాల్తేరు సర్కిలు, విశాఖపట్నం—2.

మెషినరీ అమ్మకము

లక్టర్ 6 హెచ్., 650 ఆర్.పి.ఎం సరికొత్త ఒరిజినల్ వాల్టాస్ సేకింగు యింజను అమ్మకమునకు లభింప గలదు. వివరములకు వ్రాయండి. Deelipkumar & Co, 32/33, Linghi Chetty Street, Madras-1. Phone:22278

తంతి తపాల శాఖ

సర్కిల్ టెలిగ్రాఫ్ స్టోర్స్ డిపో, సికింద్రాబాద్—25 నుండి ఈ క్రింద పేర్కొన్న వివిధ ప్రదేశములకు మోటారు లారీలద్వారా టెలిగ్రాఫ్ స్టోర్సును రవాణా చేయుటకు భారత ప్రెసిడెంటు తరపున సీలువేసిన టెండర్లను డైరెక్టర్ ఆఫ్ టెలిగ్రాఫ్స్ (టి), ఆంధ్ర సర్కిల్, హైదరాబాద్‌వారు కోరుతున్నారు.

1. గుంతకల్	11. విశాఖపట్నం.
2. కర్నూలు	12. విజయనగరం
3. విజయవాడ	13. నిజామాబాద్
4. గుంటూరు	14. కడప
5. ఏలూరు	15. వరంగల్
6. నెల్లూరు	16. నంద్యాల
7. తిరుపతి	17. తెనాలి
8. భీమవరం	18. శ్రీకాకుళం
9. రాజమండ్రి	19. అనంతపూరు
10. కాకినాడ	20. తాడేపల్లిగూడెం
	21. చిత్తూరు.

టెండర్లను నిర్ణీత ఫారములలో దాఖలు చేయవలెను. టెండరు ఫారములను, ఇతర వివరములను అసిస్టెంట్ ఇంజినీర్ ఇన్‌వార్జి, సర్కిల్ టెలిగ్రాఫ్ స్టోర్స్ డిపో, సికింద్రాబాద్—25వారి నుండి పొందవచ్చును ఇందుకొరకు రు. 2—00 లను తపాల కార్యాలయములో చెల్లించి, రసీదును పై ఆఫీసులో దాఖలు చేయవలెను.

అని విధముల సక్రమముగా పూర్తి చేసిన టెండర్లు ధరావతు రు 500 లకు పోస్టు ఆఫీసులో చెల్లించి రసీదు జతపర్చి సీలువేసిన కవర్లలోకవర్లపై 'ఆంధ్రసర్కిల్‌లోని వివిధ ప్రదేశములకు టెలిగ్రాఫ్ స్టోరు రవాణాకు టెండరు'అని వ్రాసి శ్రీ బి. సోమామాయు, డైరెక్టర్ ఆఫ్ టెలిగ్రాఫ్స్ (టి), ఆఫీస్ ఆఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్, హైదరాబాద్—1 అనువిరునామాకు 1—2—1972 తేది ఉ.11 గంటలలోపు అందునట్లు పంపవలెను. టెండర్లు అదేరోజు సా. 3 గంటలకు తెరవెదరు.

davp. 710(723)71

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - ప్రజాపనుల శాఖ

టెండరు నోటీసు నెం. 3320 M

ఈ దిగువ మదహరించిన పనికి సీలువేసిన టెండర్లు గవర్నమెంటు అర్డరు నెం. యస్. యస్. 1077 తే 10—7—67 ది ప్రకారం రిజిస్టరు కాబడిన సంస్థలు మరియు క్లాస్ III కంట్రాక్టరుల నుండి నిర్ణీత ఫారములలో కోరబడుచున్నది.

సీలువేసిన టెండర్లు సూపరింటెండింగు ఇంజనీరు, పి.డబ్ల్యు.డి., వాల్తేరు సర్కిలు, విశాఖపట్నం—2 వారి కార్యాలయమునకు తే 12—1—72 ది సాయంకాలము గం 4—00 ల లోపుగా అందునట్లుగా పంపించవలెను. టెండర్లు అదేరోజున సాయంకాలము గం 4—30 లకు హాజరైన టెండరుదార్లు లేక వారి ఏజంట్లు సమక్షమున తెరువబడును.

టెండరు పత్రములు ఖరీదు (ప్రభుత్వ ఖజానాలో "పి.డబ్ల్యు.III అదర్ రెమి టెన్సెస్" హెడ్డులో విశాఖపట్నం డివిజను, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి.డబ్ల్యు.డి., విశాఖపట్నం వారి ఖాతాకు జమపడునట్లుగా చెల్లించి, చలానాను పొందవలయును. చలానాను టెండరు పత్రముల కొరకైన దరఖాస్తునకు తప్పనిసరిగా జతపరచవలెను. చలానా లేని దరఖాస్తులు గుర్తించబడవు. టెండరు పత్రముల కొరకు ఖరీదు మనియార్డరు, డిమాండ్ డ్రాఫ్టుల రూపములో అంగీకరించబడవు.

టెండరు పత్రముల ఖరీదు ఒకసారి చెల్లించినచో ఎట్టి పరిస్థితులలోనూ వాపసు యివ్వబడదు. టెండరుదార్లు వాటిని స్వయముగా మా కార్యాలయము నుండి అందుకొనుటకు తగు ఏర్పాట్లు చేసుకొనవలయును.

ధరావత్తు సొమ్ము డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో గాని (బెజరీ చలానా రూపములో గాని ఉండవలెను. ధరావత్తు సొమ్ము చలానా "రివెన్యూ డిపాజిట్" హెడ్డులో విశాఖపట్నం డివిజను, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. విశాఖపట్నం వారి ఖాతాకు జమపడునట్లుగా చెల్లించవలెను.

ఇన్‌కమ్‌టాక్స్ వెరిఫికేషన్ సర్టిఫికేట్ ధరావత్తు సొమ్మునకు చలానా, లేక డిమాండ్ డ్రాఫ్టు జతపరచని టెండర్లు తిరస్కరించబడవచ్చును.

ఏ ఒక్క టెండరుగాని లేక అన్ని టెండర్లు గాని ఏ కారణము తెలియచరుచకుండగనే తిరస్కరించుటకు సూపరింటెండింగు ఇంజనీరు, పి.డబ్ల్యు.డి., వాల్తేరు సర్కిలు, విశాఖపట్నం—2 వారికి సర్వ హక్కులు గలవు.

నం.	పని పేరు	ధరావతు సొమ్ము	కంట్రాక్టు పరము	పని పూర్తి చేయు గడువు	టెండరు ఫారము అమ్మకపు తేదీలు	టెండరు ఫారము స్వీకరించు తేదీలు	టెండరు ఫారము తిరిగి అప్పగించు తేదీలు
1.	విశాఖపట్నంజిల్లా, వర్షపట్నం తాలూకా, వరహపదికి అడ్డముగా మట్టి కట్టడము చె 0'నుండి 2000' వరకు సుమారు +466.00 ఎత్తు మంచి మిగిలియున్న పని పూర్తి చేయుటకు.	రు. 2300	రు. — అంచెం	6 నెలలు	రు. పై. 15—45	తే 6—1—72	తే 7—1—72 నుండి తే 11—1—72 వరకు
2.	విశాఖపట్నం జిల్లా, వర్షపట్నం తాలూకా, వరహపదికి అడ్డముగా మట్టి కట్టడము చె 2000' నుండి 2600' వరకు సుమారు +460.00 ఎత్తు మంచి మిగిలిన పని పూర్తి చేయుటకు.	రు. 1750	రు. — అంచెం	6 నెలలు	రు. పై. 15—45	తే 6—1—72	తే 7—1—72 నుండి తే 11—1—72 వరకు

(సం) కె. జగన్నాథరావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
వాల్తేరు సర్కిలు, విశాఖపట్నం—2.

కొత్తగూడెం బొగ్గుగనుల పనితీరు: మంత్రి పద్మాభాస్కరరెడ్డి సంతృప్తి

(స్వకీయ విలేఖరి)

కొత్తగూడెం, జనవరి 3 : రాష్ట్ర గనుల శాఖ మంత్రిణి శ్రీమతి పద్మాభాస్కర రెడ్డి ఇటీవల కొత్తగూడెం బొగ్గు గనులను సందర్శించారు. గనుల డైరెక్టరు శ్రీ ఎం. ఎస్. దీక్షితులు, మరియు జియాలజిస్టు శ్రీ మధుకర్ అప్పింగేకర్ మంత్రిణి వెంట ఉన్నారు. గనులు పనిచేస్తున్న తీరును, పద్ధతులను మంత్రిణి పరిశీలించారు. గని కార్మికుల జీవన విధానాన్ని, వారి సంక్షేమాన్ని గూర్చి శ్రీమతి భాస్కరరెడ్డి అడిగి తెలుసుకున్నారు.

కాలరీస్ ఏజంటు శ్రీ ఎం. కె. పి. సుబ్బయ్య మంత్రిణికి స్వాగతం చెప్పి, గనుల గురించిన వివరాలను తెలియజేశారు. కోల్ క్లీనింగ్ ప్లాంటును ఆమెకు చూపించారు. గని లోపలి నుండి బొగ్గు ఏ విధముగా బయటకు వచ్చి వ్యాగన్లలో నిండుతుందో శ్రీ సుబ్బయ్య మంత్రిణికి వివరించారు.

శ్రీమతి పద్మాభాస్కరరెడ్డి ఒక బొగ్గు గనిలోనికి వెళ్లి భూగర్భములో జరుగుతున్న పని తీరు తెన్నులను పరిశీలించారు. బొగ్గు గనులు పనిచేయుచున్న తీరుకు ఆమె సంతృప్తి ప్రకటించారు. ఒక రోజుకు 4250 టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతున్నదని గని మేనేజరు మంత్రిణికి తెలియజేశారు.

కొత్తగూడెంలో నెలకొల్పదలచిన దుక్కి ఇనుము కర్మాగారం విషయంలో ఇంకను పరిశీలనలు జరుగుతున్నాయని త్వరలోనే దక్షరాజ్యసమితి అభివృద్ధి సంస్థ నుంచ సమాధానం రావలసి ఉన్నదని శ్రీమతి భాస్కర రెడ్డి విలేఖరులకు తెలియజేశారు. రాష్ట్రపతి పరిశ్రమలు విరివిగా నెలకొల్పుటకు అవకాశాలున్నాయని, ఇందుకుగాను ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషనువారు ఒక పథకాన్ని తయారు చేస్తున్నారని డైరెక్టరు శ్రీ దీక్షితులు తెలియజేశారు.

—:o:—

అడ్‌హాక్ కమిటీలో యువజన కాంగ్రెసుకు తగిన ప్రాతినిధ్యం

విజయవాడ పట్టణ యువజన కాంగ్రెస్ విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 3 : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీలో ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసుకు తగినంత ప్రాతినిధ్యం యివ్వనందుకు విజయవాడ పట్టణ యువజన కాంగ్రెసు కార్యవర్గం నిరసన తెల్పింది.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి జోక్యం కల్పించుకుని అడ్‌హాక్ కమిటీలో యువజన కాంగ్రెసుకు తగినంత ప్రాతినిధ్యం లభించేట్లు చూడాలని కోరుతూ కార్యవర్గం నేటి సాయంత్రం శ్రీ పి. ఎల్. నారాయణ అధ్యక్షతను సమావేశమై తీర్మానించింది.

మూడు సార్లు రాష్ట్రశాసన సభలో సభ్యత్వం ఉన్నటువంటి కాంగ్రెసు పార్టీ సభ్యులకు, 55 సంవత్సరాల పైన వయస్సుగల కాంగ్రెసు పార్టీ సభ్యులకు రాష్ట్ర శాసన సభ ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ టిక్కెట్లు ఇవ్వకుండా తగు చర్య తీసుకోవలసిందిగా కాంగ్రెసు పార్టీ, రాష్ట్ర కేంద్ర నాయకులను ప్రధానమంత్రిని కోరుతూ సమావేశం మరొక తీర్మానం ఆమోదించింది.

ఇతర రాజకీయ పార్టీలనుండి గాని స్వతంత్రులుగా వున్నవారు గాని గత ఆరు మాసాలలో కాంగ్రెసు పార్టీలో చేరిన సభ్యులకు రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్లు యివ్వరాదని పార్టీ రాష్ట్ర, కేంద్ర నాయకులను ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని అభ్యర్థించుతూ తీర్మానించడమైనది.

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో యువజన కాంగ్రెసుకు మూడవ వంతుసీట్లను కేటాయించాలని, విజయవాడలోని తూర్పు పశ్చిమ అసెంబ్లీ నియోజక వర్గములను యువజన కాంగ్రెస్ అభ్యర్థులకు కేటాయించాలని, ప్రత్యేకముగా ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వసంత నాగేశ్వరరావును కృష్ణా జిల్లా నందిగామ నియోజక వర్గమునకు కాంగ్రెస్ అభ్యర్థిగా నిర్ణయించవలసినదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, కేంద్ర నాయకులను, కృష్ణాజిల్లా కాంగ్రెసు కమిటీ కార్యవర్గము కోరింది.

ఈ నెల 30వ తేదీ సాయంకాలం 7 గంటలకు అసెంబ్లీ ఎన్నికలలో విజయవాడ నియోజక వర్గములలో యువజన కాంగ్రెస్ అభ్యర్థులను నిర్ణయించుటకు కార్యవర్గం ప్రత్యేక సమావేశము అవుటకు తీర్మానించడమైనది.

కార్యదర్శి శ్రీ బండారు వెంకటేశ్వర్లు వందన సమర్పణ చేశారు.

ఎల్లందు అడవిలో ముగ్గురు నక్సలైట్ల పట్టివేత

కొత్తగూడెం, జనవరి 3 : ఎల్లందుకు సుమారు 20 కిలోమీటర్ల దూరంలో గల అడవి ప్రాంతంలో రాత్రి అయిదుగురు నక్సలైట్లను సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ దామోదరరావు నాయకత్వంలోని ఎల్లందు పోలీసులు తరిమి, ముగ్గురిని పట్టుకున్నారు. వీరివద్ద ఒక తుపాకి, కొంత మందుగుండు సామగ్రి కూడా దొరికింది. మిగిలిన ఇద్దరు నక్సలైట్లు పారిపోయారు.

నెల్లూరు జిల్లానుంచి కాంగ్రెసు అభ్యర్థులు

నెల్లూరు, జనవరి 3 : రాష్ట్ర శాసన సభకు జరుగనున్న ఎన్నికలకు పార్టీ అభ్యర్థుల ఎన్నిక విషయం చర్చించి, పి.సి.సి.కి సిఫార్సు చేసే నిమిత్తం నెల్లూరు జిల్లా కాంగ్రెసు కార్యవర్గం ఈ 9 వ తేదీ ఉదయం 10 గంటలకు సమావేశమవుతుందని జిల్లా కాంగ్రెసు (ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్. చిత రథరామిరెడ్డి తెలియజేశారు.

పార్టీ అభ్యర్థులుగా నిలువదలచినవారు 9 వ తేదీలోగా దరఖాస్తులు పంపాలని కూడా ఆయన కోరారు. (స్వ.వి.)

కల్తీనిరోధక చట్టంపై రాష్ట్రస్థాయి సదస్సు

త్వరలో విజయవాడలో ఏర్పాటు : మంత్రి అన్సారీ ప్రకటన

విజయవాడ, జనవరి 3 : కల్తీ నిరోధక చట్టం అమలులో సహా వర్తకుల సమస్యలు చర్చించటానికై రాష్ట్ర స్థాయిలో ఒక సదస్సును విజయవాడలో త్వరలో ఏర్పాటు చేయుగలమని రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి శ్రీ ఇబ్రహీం అలీఅన్సారీ యిందుట ప్రకటించారు.

నేటి సాయంత్రం యిచ్చుట జరిగినవిజయవాడ కాఫీ రిటైల్ వీరాణా అండ్ జనరల్ మర్చంట్సు అసోసియేషన్ 12వ వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ అన్సారీ పై ప్రకటన చేశారు.

సభకు స్వాగత శాసన సభ్యులు డా. టి. వి. ఎస్. చలపతిరావు అధ్యక్షత వహించారు. ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ వానం రామమూర్తి స్వాగతోపన్యాసం చేశారు. మంత్రిణి శ్రీయుతులు నల్లపాటి శ్రీరామమూర్తి, గుర్రం పుల్లయ్య, కొప్పరపు వెంకటేశ్వరరావు, మామిడి లక్ష్మణరావు పేర్ల వెంకటేశ్వరరావు, వానం శ్రీరామమూర్తి, సత్కారాలు చేశారు.

ఆప్రసిడియమ్ తరపున మంత్రిణి సమర్పించిన వినతిపత్రంలో విజయవాడలో ఒక సదస్సు ఏర్పాటు చేయుగాలని కోరారు. వర్తకులు అనేక శైనెస్సులు నిర్వహించి ఇద్దరితో రద్దు చేయాలని, అమ్మకంపన్నును నిబంధనలు పరిమితి 50 వేల రూపాయలకు పెంచాలని, అనాసిన్, ఆస్ప్రిన్, అమృతాంజనం వంటి మందులు విక్రయించటానికి శైనెస్సులు పొందే పద్ధతి తొలగించాలని కోరారు.

శ్రీ పుచ్చిపులుసు వెంకట సుబ్బారావు, ప్రసంగిస్తూ కల్తీ నిరోధక చట్టం అమలు జరుగుతున్న పద్ధతిని విశిష్టంగా విమర్శించారు. కల్తీ జరిగేది ఒకచోట అయితే శిక్షలు పొందేది చిల్లర వర్తకులు అని నిరసించారు. కల్తీచట్టం సవరణ విషయంలో తగు చర్యలు తీసుకొనటానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సిఫార్సు చేయాలని కోరారు.

శ్రీ జి. ఎస్. రాజు ప్రసంగిస్తూ కల్తీ నిరోధం చట్టం సవరించాలని 12 సం.లుగా ఆందోళన జరుగుతున్నా యీసమస్య పరిష్కారం కాలేదని, దీనికై వెంటనే వర్తకులు నిరాహార దీక్ష ఆందోళన ప్రారంభించాలని సూచించారు. శ్రీ పువ్వాడ వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ కల్తీ జరుపటానికి పిలులేని వస్తువుల విషయంలోకూడా చిల్లర వర్తకులను శిక్షించటం అన్యాయమని అన్నారు. శ్రీ శేజాల బుచ్చి రామశ్రేష్ఠి (ఎం. ఎల్. ఎ) ప్రసంగిస్తూ సత్యాగ్రహం వలన యీ సమస్య పరిష్కారం కాదని, వర్తకులు సమావేశాలు మొదలైనవి జరిపి ఆందోళన చేసి ప్రభుత్వానికి యీ అంశాన్ని గట్టిగా చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ఈ చట్టం అమలు చేస్తున్నది రాష్ట్ర ప్రభుత్వం కాబట్టి కల్తీనం బిస్కెట్లు, బెల్లం, ఇంగువ, పసుపుకొమ్ములు మొదలైన వస్తువుల విషయంలోనైనా ఇన్‌స్పెక్టర్లకు అధికారం లేకుండా చేయాలని కోరారు. శ్రీ శిష్ట్లా లక్ష్మీపతి శాస్త్రి ప్రసంగిస్తూ ఉత్పత్తి కేంద్రాలలోనే కల్తీ జరుగకుండా ప్రభుత్వం కట్టుదిట్టం చేయాలని సూచించారు.

శాసన మండలి సభ్యుడు శ్రీ లోకయ్య ప్రసంగిస్తూ వర్తకుల పట్ల ప్రభుత్వంలో ఒక వ్యూహతత్వం నెలకొని ఉన్నదని విచారం వ్యక్తం చేశారు. సత్యాగ్రహం చేయటానికి యింకా కొంత కాలం అవసరమని అన్నారు. కల్తీ నిరోధక చట్టం అమలులో గల లోపాలను ఉదాహరణలతో సహా పేర్కొన్నారు. తాము కొత్త కాంగ్రెసులో చేరటానికి కారణాలను వివరిస్తూ అధికార పార్టీలో చేరితేనైనా ప్రజలకు సేవచేసే అవకాశం లభిస్తుందిదని ఆశించామని అన్నారు. కాంగ్రెసు పార్టీ సమావేశాలలో కిరాణావర్తకుల సమస్యలు చర్చింప చేయటానికి గట్టి కృషి చేయుగలమని హామీయిచ్చారు.

శ్రీ గున్నయ్యశెట్టి ప్రసంగిస్తూ వర్తకుల సమస్యలను అర్థం చేసుకొని వారినే శాసన సభలకు పంపటానికి కిరాణా వర్తకులు గట్టిగా ప్రయత్నం చేయాలని సూచించారు.

శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు ప్రసంగిస్తూ సత్యాగ్రహం మన ఆందోళనవలన కల్తీ నిరోధక చట్టం సవరణ కృషి ఫలప్రదం కాబోదని అన్నారు. అయితే ప్రతి సరకును పాకెట్‌లలో కట్టించి, సీళ్లువేసి ప్రజలకు విక్రయించేటట్లు చేస్తే కల్తీ నేరాల నుండి వర్తకులకు విముక్తి కలుగుతుందని సూచించారు.

నేటిఉదయం కృష్ణాజిల్లా వర్తకసంఘం సమావేశంలో ఆమోదించిన 18 తీర్మానాలను యీ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. శ్రీ మామిడి లక్ష్మణరావు వందన సమర్పణ చేశారు.

—:o:—

రాజోలు సమితి బడ్జెట్

రాజోలు, జనవరి 3: రాజోలు పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ రుద్రరాజు భీమరాజు అధ్యక్షతను ఇటీవల జరిగిన సమితి సర్వసభ్య సమావేశంలో బి. డి. ఒ. శ్రీ వింజమూరి వరకుమార్ ప్రవేశపెట్టిన 1971—72, 1972—73 సంవత్సరపు బడ్జెట్ ఏకగ్రీవముగా ఆమోదించబడినది.

హరిజనవాడలో ప్రాథమిక పాఠశాలల నూతన భవనములు నిర్మించుటకు రూ. 1 లక్ష 44 వేలు, తదితర ప్రాథమిక పాఠశాలల భవన నిర్మాణమునకు రూ. 3 లక్షల 20 వేలు, రహదారుల నిమిత్తం రూ. 2 లక్షల 94 వేలు, కంచెనెల నిమిత్తం రూ 2 లక్షల 10 వేలు వ్యయపరచుటకు నిర్ణయించారు. మారి గ్రామములో మహిళా సిండలి నూతన భవనము నిర్మించుటకు గత బడ్జెట్‌లో అవకాశము కల్పించబడినప్పటికీ సదరు పని ప్రారంభించబడలేదని అందుకు గల అవరోధములను పరిశీలించి సదరు భవన నిర్మాణమునకు వెంటనే పూనుకోవలయునని మాజీ సమితి అధ్యక్షులు శ్రీ మంగిన వేణుగోపాలరావు సూచించారు. (స.వి.)

రాష్ట్రంలో రక్షణ నిధికి 26 నాటికి రు. 5 కోట్లు వసూలు

— ముఖ్యమంత్రి నరసింహారావు ప్రకటన

మద్రాసు, జనవరి 3: జాతీయ రక్షణ నిధికి ఆంధ్రప్రదేశ్‌లో విరాళంగా యివ్వాలని లక్ష్యంగా పెట్టుకొన్న రు. 10 కోట్లలో రు. 5 కోట్లు జనవరి 26 నాటికి వసూలు కాగలదని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిన్న ఇక్కడ విలేఖరులకు తెలియజేశారు.

తలసరి రూపాయి పథకం క్రింద గ్రామస్థులనుంచి అందే విరాళాల ద్వారా యీ మొత్తం చేకూరగలదని భావిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు.

గ్రామస్థుల విరాళాలు యివ్వటంలో కనబరుస్తున్న వైఖరి ప్రోత్సాహజనకంగా వుందన్నారు.

తమను యీ నగరంలో నేడు కలుసుకొన్న ఆంధ్ర సినీ స్టేజిటాక్ గాయకులు కొద్ది శోభలలో, దేశభక్తి గీతాల రికార్డులు అనేకం యివ్వగలమని వాగ్దానం చేశారని, ఆ రికార్డులను రక్షణ నిధి వసూళ్ళకు తమ రాష్ట్రంలో రక్షణమే వినియోగంలోకి పెట్ట గలమని శ్రీ నరసింహారావు చెప్పారు.

బంగ్లాదేశ్‌కు బియ్యం సప్లయి రూపేణా గానీ, లేక నగదు రూపేణాగానీ సహాయపడటకు ఆంధ్రప్రదేశ్ సాయశక్తులా పాటుపడగలదని ఆయన పేర్కొన్నారు.

ఒక ప్రశ్నకు జవాబిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో బియ్యం ధర పెరగటం లేదన్నారు.

వాకు తెలిసినంతమటుకు బియ్యం ధర తగ్గుతున్నది ఇప్పుడు రాష్ట్రంలో పరికోతలు ముమ్మరంగా సాగుతున్నవి అని ముఖ్యమంత్రి వివరించారు.

జోలా సమితి

రాజోలు, జనవరి 3 : రాజోలు పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ రుద్రరాజు భీమరాజు సమితి అ

ఎన్నికలు జరగాల్సిన పదవులకు నియామకాలు అవాంఛనీయం

మాజీమంత్రి శ్రీ తిమ్మారెడ్డి వ్యాఖ్య: యువకులకు ఎక్కువ స్థానాలు ఇవ్వాలని సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 3: ప్రజాస్వామ్యములో ఎన్నికలు జరగవలసిన పదవులకు కొంత మంది నియామకం వాంఛనీయం కాదని మాజీమంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ఈ వేళ ఉదయం ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పేర్కొన్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ తాత్కాలిక సంఘం గురించి వ్యాఖ్యానించవలసిందిగా కోరగా అధిష్టాన వర్గం వారు తాత్కాలిక సంఘం వుండాలని భావించి నియమించారని, అది పని చేసే తీరు వేచి చూడాలని మంచిగా పని చేస్తుందని తాము భావిస్తున్నామని శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

అభ్యర్థుల నిర్ణయంలో ఏకగ్రీవ నిర్ణయాలు జరుగగలవని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు. ప్రస్తుత ఎన్నికలలో అభ్యర్థుల ప్రభావం పది శాతం, శ్రీమతి ఇందిరాగాంధి ప్రభావం 90 శాతం వుంటుందని ఆయన అన్నారు. తెలంగాణా వారు ప్రత్యేక రాష్ట్రం వుండాలని కోరుతున్నప్పుడు ఆంధ్ర ప్రాంతంలో కూడా ప్రత్యేక రాష్ట్ర వాంఛ ఉత్పన్నమవుతున్నదా అని ప్రశ్నించగా కొందరిలో ఆ భావం వుండవచ్చునని శ్రీ తిమ్మారెడ్డి పక్షపాతమిచ్చారు. ఈ సందర్భంలో తెలంగాణా నాయకుల అభిప్రాయాలను పత్రికల వారే తెలుసుకోవాలని ఆయన సూచించారు. సమైక్య రాష్ట్రం వుండాలని ప్రజల వాంఛితమని ఆయన చెప్పారు.

చిన్న రాష్ట్రాలు ఆర్థికంగా ఆచరణయోగ్యం కాదా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ చిన్న రాష్ట్రాలవల్ల ఇబ్బంది లేదని, ఇటీవల యుద్ధం వచ్చినప్పుడు దేశ ప్రజ ఏక త్రాటిపై నిలిచిందని ఆయన చెప్పారు.

తెలంగాణా నాయకులు కొందరు ఇట్నూత్న ప్రణాళిక తు. చ. అమలు జరిగేటట్లు సద్భావంతో వేచి చూస్తామని చేసిన ప్రసంగాలపై శ్రీ తిమ్మారెడ్డిని తమ అభిప్రాయం తెలియజేయవలసిందని కోరగా, ఈ ప్రయోగం, పరీక్ష ఎవరికి అని ప్రశ్నించారు. ఇది పిల్లిమ్మవారి పరీక్షగా వున్నదన్నారు.

తెలంగాణా అభివృద్ధిలో జరిగిన లోపాలకు అధికారుల బాధ్యత వున్నదని ఆయన అన్నారు. ఆంధ్ర అధికారుల పేరుతో మద్రాసు, కేరళ బిహార్‌వారు వున్నారని ఆయన అన్నారు. అధికారులను తోసిరాజనడం జరిగిందని శ్రీ తిమ్మారెడ్డి దృష్టి తీసికుంటారా ఆ విషయాన్ని ఆయన ఖండించారు. అధికారులను ఎక్కడ త్రోసిరాజన్నది దృష్టాంతాలు చూపవలసిందని ఆయన కోరారు.

ఆంధ్ర రాష్ట్రంలో రాయలసీమ అనుభవాలు, బాగా తీర్చబడినవని, ఆంధ్రప్రదేశ్ పక్షాన రాయలసీమ నిర్లక్ష్యం చేయబడిందని, అందులకు తమ కంటే వెనుకబడిన తెలంగాణా వుండడం వల్ల అల్లా జరిగిందని శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

'మాట్లాడే పుస్తకం'

న్యూఢిల్లీ, జనవరి 3: యుగోస్లావియా శాస్త్రవేత్తలు మాట్లాడే పుస్తకం కనిపెట్టారు. అంధులైన వారు క్లిష్టమైన బ్రెయిల్ వర్ణమాల నేర్చుకోకుండానే విద్య, నిపుణుల శిక్షణ సంపాదించడానికి యిది ఉపయోగపడుతుంది. ఈ పరిశోధన ఫలితం సుప్రసిద్ధులైన నటులు, రచయితల గొంతులతో ధ్వని గ్రంథాల ప్రచురణకు దారి తీయవచ్చును.

టాకీలకు ఉపయోగించే పద్ధతిలో ధ్వనిని కాగితంపైకి బదలాయించడం ద్వారా ఈ మాట్లాడే పుస్తకం రూపొందించబడిందని యుగోస్లావియా వార్తాసంస్థ టాంజుగ్ తెలియజేసింది. ఈ గ్రంథాన్ని చదివే వ్యక్తి మామూలు కాంటెన్‌షెన్‌వలె కనపడే ఉపకరణాన్ని గ్రంథంపై కదిలిస్తే, ముద్రిత వరుసలో ఒక ఎలక్ట్రానిక్ సాధనానికి ప్రసారమై, సంకేతాల ధ్వని పెరిగి అక్కడ నుంచి లౌడ్‌స్పీకర్, ట్రాన్సిస్టర్ లేదా రేడియో ద్వారా వినిపించడం సాధ్యమవుతుంది.



ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి డిశంబరు 30న జమ్మును సందర్శించినప్పుడు అఖండ స్వాగతం లభించిన దృశ్యం కారు మీద ఆమెతోపాటు ముఖ్యమంత్రి శ్రీ మీర్కాసిం, కేంద్రమంత్రి డాక్టర్ కరన్‌సింగ్‌లను కూడా చూడవచ్చు.

ముస్లింలకు హెచ్చు ప్రాతినిధ్యం

ఇస్మాయిల్‌కు విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 3: కోస్తా, రాయలసీమ ముస్లిం ప్రతినిధులు ఈ వేళ శ్రీ ఎం. ఎం. నసాన్ నాయకత్వాన ఇక్కడ ప్రదేశ్ కాంగ్రెస్ అడ్‌హాక్ సంఘం అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్‌ను కలుసుకుని పార్టీ ఎన్నికలలో శాసన సభకు ముస్లింలు ఇతోధిక ప్రాతినిధ్యం కలుగ జేయాలని కోరారు.

శ్రీ ఇస్మాయిల్ ఈ విషయం సానుభూతితో పరిశీలించగలమని వాగ్దానం చేశారు.

నాయక్ అజీజ్ కుటుంబానికి రు. 10 వేలు.

కరణకు కర్యూలు లో సన్మానం

కర్నూలు, జనవరి 3: ఇటీవల యుద్ధంలో మరణించిన నాయక్ అజీజ్ కుటుంబానికి రు. 10 వేల నష్టపరిహారం చెల్లించడానికి శ్రీ నాగిరెడ్డి అధ్యక్షతన ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జ. వి. సుబ్బారెడ్డి నేడు ఇక్కడి నాయక్ అజీజ్ ఇంటికి వెళ్లి, అయన భార్యను, ముగ్గురు పిల్లలను, తల్లిదండ్రులను పరామర్శించారు.

'కిస్చియన్ సైన్స్ మానిటర్' పత్రిక విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 3: సేక్ ముజిబుర్ రెహమాన్‌ను విడుదల చేసి సాధ్యమైనంత త్వరలో స్వదేశానికి తిరిగి పంపాలని 'క్రిస్చియన్ సైన్స్ మానిటర్' పత్రిక పాక్ అధ్యక్షుడు జె. జె. భుట్టోకు విజ్ఞప్తి చేసింది.

పశ్చిమ పాకిస్తాన్‌తో బంగ్లాదేశ్ నామమాత్రంగానైనా ఫెడరల్ సంబంధాలు కలిగి ఉండాలని భుట్టో చేసిన ప్రతిపాదనను ఈ పత్రిక సమర్థించి ఈ ప్రతిపాదనను భుట్టో చిత్తశుద్ధితో చేశారో లేదో ఇప్పుడే చెప్పడం కష్టమని, కాని గత తొమ్మిది మాసాల హత్యాకాండను అనుభవించిన తర్వాత బంగ్లాదేశ్ ప్రజలు పాకిస్తాన్‌తో ఏ విధంగానైనా సంబంధాలు పెట్టుకుంటారనిభావించలేమని వ్రాసింది.

రిఫిజిరేషన్ పరికరాల ఉత్పత్తికి లైసెన్స్ సంస్థకు రెసెన్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 3: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిఫారుపై హైదరాబాద్‌లోని హైదరాబాద్ అల్పిన్ మెటల్ సంస్థవారు సంవత్సరానికి 6 వేల వాణిజ్య రిఫ్రిజిరేషన్ పరికరాలను ఉత్పత్తి చేయటానికి కేంద్ర ప్రభుత్వం లైసెన్సు మంజూరు చేసింది. దీనికై ఆ సంస్థ అదనంగా 431139రూపాయలను పెట్టుబడి పెట్టింది.

—o:o—

బ్రహ్మానందరెడ్డి పర్యటన కార్యక్రమం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 3: మాజీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి జనవరి 6 న గుంటూరు, 7 న బందరు 8 న గుంటూరులో, పర్యటిస్తారు.

ముజిబుర్‌ను వెంటనే విడుదల చేయాలి

భుట్టోకు 'కిస్చియన్ సైన్స్ మానిటర్' పత్రిక విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 3: సేక్ ముజిబుర్ రెహమాన్‌ను విడుదల చేసి సాధ్యమైనంత త్వరలో స్వదేశానికి తిరిగి పంపాలని 'క్రిస్చియన్ సైన్స్ మానిటర్' పత్రిక పాక్ అధ్యక్షుడు జె. జె. భుట్టోకు విజ్ఞప్తి చేసింది.

పశ్చిమ పాకిస్తాన్‌తో బంగ్లాదేశ్ నామమాత్రంగానైనా ఫెడరల్ సంబంధాలు కలిగి ఉండాలని భుట్టో చేసిన ప్రతిపాదనను ఈ పత్రిక సమర్థించి ఈ ప్రతిపాదనను భుట్టో చిత్తశుద్ధితో చేశారో లేదో ఇప్పుడే చెప్పడం కష్టమని, కాని గత తొమ్మిది మాసాల హత్యాకాండను అనుభవించిన తర్వాత బంగ్లాదేశ్ ప్రజలు పాకిస్తాన్‌తో ఏ విధంగానైనా సంబంధాలు పెట్టుకుంటారనిభావించలేమని వ్రాసింది.

మద్రాసుకు బియ్యం దొంగరవాణా: నెల్లూరులో పట్టివేత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 3: మద్రాసుకు 400 బస్తాల బియ్యాన్ని దొంగరవాణా తీసుకు వెడుతున్న మూడు లారీలను రాష్ట్ర నిఘా విభాగంవారు ఆంధ్ర—మద్రాసు సరిహద్దులో భీమునివారిపాలెం (నెల్లూరుజిల్లా)లో గత బుధవారం, ఆదివారాలలో పట్టుకున్నారు. రెండు లక్షల రూపాయల విలువగల లారీలను, సరుకునను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ సందర్భంలో 8 మంది దొంగరవాణాదారులను అరెస్టుచేయటం జరిగిందనీ, 1964 దక్షిణరాష్ట్రాలకు బియ్యం ఎగుమతి ఉత్తర్వుల ప్రకారం వీరిపై కేసులు పెట్టబడినవనీ నిఘా విభాగం సూపరింటెండెంట్ శ్రీ గురువాడ రావు నేడు యిచ్చిన వివరాలు తెలిపారు.

1955 అత్యవసర సరుకుల చట్టం ప్రకారం పట్టుబడిన సరుకులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనటానికి వర్తలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు.

దానాంగ్ స్థావరంపై వియత్కాంగ్ దాడి

3 అమెరికన్ విమానా దగ్ధం

సైగాన్, జనవరి 3: దక్షిణ వియత్నాంలోని పెద్ద అమెరికన్ విమాన స్థావరంపై కమ్యూనిస్టు దళాలు నేడు రాకెట్లు ప్రయోగించగా మూడు విమానాలు దగ్ధమైనవి.

గత వారంలో ఉత్తర వియత్నాంపై అమెరికా విమానదాడులుగావిపించుటకు ప్రతీకారంగా దానాంగ్ స్థావరంపై నేడు దాడి జరిగింది.

ఈ సంఘటనలో ఒక అమెరికన్ గాయపడినట్లు పేర్కొనబడింది.

మూడు రోజుల కాల్పుల విరమణ తర్వాత జరిగిన పెద్ద సంఘటన ఇదే.

మంత్రి శ్రీ అన్సారీ

హైదరాబాద్, జనవరి 3: ఆరోగ్యమంత్రి శ్రీ ఎం. ఇబ్రహీం అలీఅన్సారీ ఈ నెల 4 నుంచి రాయలసీమలో పర్యటించి 8వ తేదీకి రాజధానికి తిరిగి వస్తారు.

రాజస్థాన్ శాసనసభకు గల 184 సీట్లలోను 125 సీట్లకు జనసంఘం పోటీచేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర సంఘం అధ్యక్షులు శ్రీ జె. పి. మధుర్ జైపూర్‌లో చెప్పారు.

స్వాతంత్ర్యయోధులకు అసెంబ్లీలో తగు స్థానం

ప్రధాని, కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభృతుల వద్దకు రాయబారం వెళ్లడానికి ప్రతినిధివర్గం ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 3: ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్యసౌధం సంఘం నిన్న గాంధిభవన్‌లో సంఘం అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి అధ్యక్షతన సమావేశమైంది.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అడ్‌హాక్‌కమిటీ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ, జరిగిన పోరాటంలో తమ అనుభవాలు, కీర్తిశేషులైన ఆంధ్రకేసరి, మహాత్మి బులను పొందమూర్తి, కళా వెంకటరావు తదితర ప్రముఖులను గుర్తుకుంతో తమ పరిచయం గురించి తెలియజేశారు.

జైలుకుపోయే భాగ్యం తమకు కలగకపోయినప్పటికీ, పోరాటంలో పాల్గొనే భాగ్యం, పోరాటంతో సంబంధం పెట్టుకునే భాగ్యం తమకు పూర్తిగా లభించిందని, ఆయన అన్నారు. కొందరు స్వాతంత్ర్యయోధులకు అడ్‌హాక్ కమిటీలో స్థానమిస్తామని, శాసనసభ స్థానాల్లో తగు ప్రాతినిధ్యమిస్తామని ఆయన హామీ యిచ్చారు.

శ్రీ తిమ్మారెడ్డి మాట్లాడుతూ, సాతంత్ర్య పోరాట కాలంలో ప్రజాసేవకులుగా పని చేసిన వారికి కుల, మత, ప్రాంతీయ బేధాలు లేవని, వారిలోని ప్రతి ఒక్కరు మొత్తం 54 కోట్ల భారత ప్రజానీకానికి ప్రాతినిధ్యం వహిస్తారని అన్నారు. దేశంలోని సాంఘిక వ్యవస్థ పునర్నిర్మాణం, సాంఘిక శక్తులను క్రియాశీలకంగా సమన్వితం చేయడం కోసం జరిగే కృషిలో ఈ సాంఘిక సంస్థల్లను విస్మరించడం విచారకరమని ఆయన చెప్పారు.

వెనుకబడిన కులాల నుంచిగాని, యితర అంశాల దృష్టితోగాని ప్రతినిధులను ఎంపిక చేయాలని కాంగ్రెసు అధిష్టాన వర్గం వాంఛించినట్లయితే అందుకు తగిన స్వాతంత్ర్య యోధులున్నారని ఆయన చెప్పడినారు.

స్వాతంత్ర్యయోధుల సంఘానికి చెందిన వారికి శాసన సభలో ప్రాతినిధ్యం యివ్వాలని కోరడానికి ప్రధాని, కాంగ్రెసు అధ్యక్షుడు, యితర కేంద్ర నాయకుల వద్దకు రాయబారం వెళ్లడానికి సంఘం అధ్యక్ష, కార్యదర్శుల నాయకత్వాన 20 మంది సభ్యులు గల ప్రతినిధివర్గాన్ని ఎంపిక చేయడం జరిగింది.

బంగ్లాదేశ్‌ను విముక్తం చేయడానికి ప్రాణత్యాగం చేసిన సైనికులకు జోహార్లర్పించే తీర్మానం సమావేశ ప్రారంభంలో ఆమోదించబడింది.

విజయం సాధించిన సైనికులు, ముక్తి వాహిని వలంటీర్లను, అమేయ సాహసం ప్రదర్శించిన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి అభినందనలు తెలుపుతూ మరొక తీర్మానం ఆమోదించబడింది.

ప్రస్తుతదశలో స్వాతంత్ర్యయోధులు నిర్వర్తించవలసిన పాత్ర, స్వాతంత్ర్య రజతోత్సవంలో పాల్గొనడం విషయంలో వారికి గల గౌరవప్రదమైన స్థానంమొదలైన అంశాలను గురించి పలు తీర్మానాలు ఆమోదించబడ్డాయి.

ఆంధ్రప్రదేశ్‌లోని 21 జిల్లాలకు చెందిన స్వాతంత్ర్యయోధులు శ్రీయుతులు కొడాలి ఆంజనేయులు, కప్పగంతుల సుబ్బారావు, బొమ్మిశెట్టి, బుద్ధిరాజ రాజభూషణరావు, మునికొండు సత్యనారాయణ, గొట్టిముక్కల రామచంద్రరాజు, త్రిపురన రాఘవదాసు, నంబూరి దూర్వాసులు, భీమకూర్తి, శేషగిరిరావు, అబ్దుల్ రహిమాన్‌ఖాన్, మహమ్మద్ ముహియుద్దీన్, అప్పికట్ల జోసెఫ్, కన్నెగంటి సూర్యనారాయణ, దేవూరి నారాయణ, కాశీనాథ్‌జోషి, డాక్టర్ పి. టి. వెంకటస్వామి, బి. సుబ్బరాజు, వి. రాజన్, సి. వెంకటస్వామి ప్రభృతులు సమావేశానికి హాజరైనారు.

ఆంధ్రప్రదేశ్‌స్వాతంత్ర్య సమరయోధుల సంఘ కార్యాలయం 1—2—597/23 దోమల్‌గుడా హైదరాబాద్—29 అను చిరునామా నుండినని చేస్తుంది. శాసనసభ స్థానాలకు పోటీచేయటానికి దరఖాస్తులు పంపే స్వాతంత్ర్య యోధులు దరఖాస్తు ప్రతిని పై చిరునామాకుపంపాలని ప్రధాన కార్యదర్శి శ్రీ వి. ఎల్. సుందరరావు తెలియజేస్తున్నారు.

—o:o—

గృహనిర్మాణానికి ఎల్.ఐ.సి.నుంచి మరో రు. 2 కోట్లు వచ్చే సూచన

—మంత్రి రాజనరసింహ వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 3: ప్రతి పావు సింగ్ కాలనీలోను వివాద కార్యకలాపాలకు అవకాశం ఉండరాని గృహ నిర్మాణ శాఖామంత్రి శ్రీ సి. రాజనరసింహ నేడిక్కడ సంజీవరెడ్డి నగర్ కాలనీలో రిక్రియేషన్ క్లబ్‌ను ప్రారంభిస్తూ చెప్పారు.

సంజీవరెడ్డి నగర్ కాలనీలోల్లు అభివృద్ధికి రు 2 లక్షలు మంజూరు చేశారనీ విజయనగర్ కాలనీ రోడ్లు అభివృద్ధికి రు 1.5 లక్షలుకేటాయించారనీ మంత్రి చెప్పారు. గృహ నిర్మాణ కార్యకలాపాలకు జీవితబీమా సంస్థ మంచి మరో రు 2 కోట్లు రాగలదని ప్రభుత్వం భావిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ హౌసింగ్‌బోర్డు అధ్యక్షుడు శ్రీ పేరుమాధవరావు సభకు అధ్యక్షత వహించారు. క్లబ్ అధ్యక్షుడు శ్రీ గోపాల్ స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ కె. ఏల్. వందన సమర్పణ చేశారు.

పాక్‌లో 20 పెద్ద పరిశ్రమలు స్వాధీనం

కొత్త మేనేజింగు డైరెక్టర్ల నియామకం

కరాచి, జనవరి 3: పాకిస్తాన్‌లో పెద్ద పరిశ్రమల జాతీయీకరణ నేడు అమలులోకి వచ్చింది.

నేడు ప్రభుత్వం వియమించిన మేనేజింగ్ డైరెక్టర్లు, మేజిస్ట్రేట్లు, పోలీసు సిబ్బంది వెంటరాగా 20 పెద్ద పరిశ్రమిక సంస్థలకు వెళ్లి వాటిని స్వాధీనం చేసుకున్నారు.

బంగ్లాదేశ్‌కు బ్రిటన్ గుర్తింపు

యుద్ధకెరటాలపై విచారణ: లండన్ సభ విజ్ఞప్తి

లండన్, జనవరి 3: లండన్‌లోని హైడ్ పార్కులో నేడు వెయ్యి మంది పాల్గొన్న ఒక సమావేశం బంగ్లాదేశ్‌కు మద్దతును ప్రకటించింది.

సభలో పాల్గొన్నవారు పలువురు "నేను బంగ్లాదేశ్‌ను గుర్తిస్తున్నాను" అన్న బాజీలను ధరించారు. బంగ్లాదేశ్‌ను బ్రిటన్ గుర్తించాలని సభలో ప్రసంగించిన పలువురు వక్తలు కోరారు.

ఈ నెలాఖరులో కామన్స్ సభ సమావేశాలు ప్రారంభమైనప్పుడు బ్రిటిష్ ప్రభుత్వం బంగ్లాదేశ్‌ను గుర్తించాలని కోరుతూ ఫీఫ్ మందికి పైగా ఎం. పి. లు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించగలరని లేబర్ ప్రభుత్వంలో విదేశాంగమంతిగా పని చేసిన జాన్‌స్టోన్‌హౌస్ ప్రకటించారు. ఆయన రెండు వారాల క్రితం వరకు బంగ్లాదేశ్‌లో వున్నారు. కాల్పుల విరమణకు పూర్వం అమానుషంగా హత్య కావించబడిన మేధావుల మృత దేహాలను తాము చూసినట్లు, ఆయన తెలిపారు.

పాక్ సైనికులు తమ ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు పొంది యీ మేధావులను హత్య చేశారు. ఆదేశాలు జారీ చేసిన అధికారులపేర్లు, నాకు యివ్వబడినవి. నాజీ సైనిక హంతకులకు వలెనే యీ యుద్ధ నేరస్థులను కూడా పిలిపించి వారిపై నేర విచారణ జరపాలి అని ఆయన స్పష్టం చేశారు.

పాక్ సైనికుల అరాచకాలను విచారించుటానికి సంఘాన్ని నియమించటంలో బ్రిటన్ ప్రముఖ పాత్ర వహించ గలదని తాము ఆశాభావం వెలిబుచ్చుతున్నట్లు శ్రీ స్టోన్‌హౌస్ అన్నారు.

—:o—

పోటోగ్రాఫర్ల నిష్క్రమణ

న్యూఢిల్లీ, జనవరి 3: నేడు రాజు లీలా మైదానంలో జరిగిన ప్రధానమంత్రి ఉపన్యసించిన బహిరంగ సభ నుంచి పత్రికల పోటోగ్రాఫర్‌లు నిరసనగా బయటకు వెళ్లిపోయారు. ప్రధాని భద్రతా సిబ్బంది తమపట్ల పనేవడే అవమానకరంగా ప్రవర్తించారని తమను బయటకు త్రోసివేయటం కొట్టడం కూడా జరిగిందని వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఔషధ శాంతి, నిబంధ విధానాన్ని మార్చుకోలేదు

శ్రీమతి గాంధి ప్రకటన: విదేశాలలో జరుగుతున్న దుష్ప్రచారంపై ఖండన

జోధ్‌పూర్, జనవరి 3: భారత దేశం శాంతినే కోరుతున్నదని, నిబంధ విధానాన్నే కొనసాగిస్తున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఉద్ఘాటించారు.

నేటి ఉదయం ఇక్కడి సైనికుల సమావేశంలో ఆమె ప్రసంగిస్తూ భారత దేశం అహింసా విధానాన్ని, నిబంధ విధానాన్ని విడనాడినట్లు కొన్ని దేశాలలో అసత్య ప్రచారం జరుగుతున్నదని, ఈ ప్రచారం చేసేవారు గాంధిజి, నెహ్రూల జీవిత కాలంలో వారి పట్ల ఎన్నడూ గౌరవం చూపక పోగా ఛస్తుడు గాంధిజీ, నెహ్రూలను ఉదహరిస్తున్నారని, యుద్ధాలలోనే నిత్యం మునిగి ఉన్నవారు ఈ విధంగా చెప్పడం హాస్యాస్పదమని అన్నారు.

గాంధిజి, నెహ్రూలు పిరికివారై అహింసను బోధించలేదని, పొరుగు దేశంలో ప్రజలు పూచికోలకు గురి అవుతూ, ఆ దేశంలోని పరిణామాలు మన దేశానికి ముప్పుగా పరిణమించిన దశలో మనం కిమ్మనకుండా చూస్తూ వూరుకోజాలమని శ్రీమతి గాంధి పేర్కొన్నారు.

యుద్ధంలో విజయం సాధించినందుకు జవాన్లను ఆమె అభినందించారు.

విజయాన్ని సాధించడంతోనే మన కర్తవ్యం పూర్తి కాలేదని, ఆర్థిక పునర్నిర్మాణ కార్యక్రమాలను శీఘ్రగతిలో అమలు జరుపవలసి ఉన్నదని, ఈ కర్తవ్యాన్ని నెరవేర్చుకోవలే మన స్వాతంత్ర్యానికి రక్షణ ఉండదని, అసంఖ్యాక ప్రజల ఆశలు, ఆశయాలు నెరవేరవని ఆమె హెచ్చరించారు.

ప్రైవేట్ రంగంలోని పరిశ్రమలు అందుబాటులో ఉన్న అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు.

కొంత వరకు పరిమితులు, ఆంక్షలువిధించడం అవసరమని సాంఘిక న్యాయానికి, వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఈ చర్యలు అవసరమని ఆమె అన్నారు.

అనేక ప్రైవేట్ పరిశ్రమలు ఆధునిక యంత్రాలను ప్రవేశ పెట్టడంలేదన్నారు.

మనదేశం గత పాలికేళ్లలోను పేర్కొనదగిన విధంగానే అభివృద్ధి సాధించినదని ఇటీవల పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో ఈ విషయం రుజువైనదని, దేశ ప్రతిష్ఠను జవాన్‌లు ఇనుమడింప చేశారని, సమైక్యతే మన దేశానికి శ్రీరామరక్ష అని ఆమె అన్నారు.

—o:o—

మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు

హైదరాబాద్, జనవరి 3: కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ఈ నెల 7వ ఢిల్లీ నుంచి విమానం మీద ఇక్కడకు వచ్చి, ఆరోజు కారులో విజయవాడ వెడతారు. 11వ తేదీన విజయవాడ నుంచి హైదరాబాద్‌వచ్చి, మరునాడు విమానంలో ఢిల్లీ వెడతారు.

వ్యవసాయ కార్మిక సమన్వయ సంఘం

రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి అధ్యక్షతన ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 3: రాష్ట్రప్రభుత్వ హోంశాఖ కార్యదర్శి అధ్యక్షతన వ్యవసాయ కార్మిక విషయాల సమన్వయసంఘాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

ఈ సంఘంలో పంచాయితీరాజ్య శాఖ కార్యదర్శి, వ్యవసాయశాఖ డైరెక్టరు, పరిశ్రమల శాఖ ఉపకార్యదర్శి, కార్మిక శాఖ కమిషనర్ ఉపాధికల్పనశాఖ డైరెక్టరు, సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టరు సభ్యులుగా వుంటారు. కార్మిక శాఖ ఉపకమిషనర్ కార్యదర్శి— సభ్యుడుగా వ్యవహరిస్తారు.

వ్యవసాయ కార్మికుల స్థితిగతులను మెరుగు పర్చటానికై అమలు జరిపే పథకాల ప్రగతిని సమీక్ష చేసి సమన్వయం చేయటం, లోపాలు సవరించటం, కార్యక్రమాలు పటిష్టంగా అమలు నేరుగు పూర్తాలను సూచించటం, వ్యవసాయ కార్మికులకు సంబంధించిన యితర అంశాలు పరిశీలించటం యీ సంఘం బాధ్యతలుగా వుంటాయి.

కుటుంబము అంతటికి

ఫోస్‌ఫోమిన్

పిల్ల ఆరోగ్యము కలుగును

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ హెల్తు అండ్ మునిసిపల్ ఇంజనీరింగు డిపార్టుమెంటు

చిట్ టెండరు నోటీసు - మరల పిలుపు

నెం. 10 46 / MANCH/ W.S.S./71

ఈ క్రింద వివరించిన పనికి వానికి యెదురుగా తెలుపబడిన తేదీనాడు సా. 3 గంటల వరకు (ఐ.ఎస్.టి.ప్రకారం) సూపరింటెండింగు ఇంజనీరు, (పబ్లిక్ హెల్తు) వెస్ట్ సర్కిల్, 1—2—20 గగన మహల్ రోడ్, హైదరాబాద్—29, ఆంధ్రప్రదేశ్ వారిచే ప్రవృత్తి గల ఫారములనుండి సీలుచేసిన టెండర్లు తమకు చేరునట్లు పంపుకొనవలసినదిగా కోరడమైనది. టెండర్లు అదే దినము సా. 4 గంటలకు (ఐ.ఎస్.టి.)కి తెరువబడును. టెండర్ల తాలూకు అధికారముగల ప్రతినిధులు మాత్రమే హాజరు కానివ్వ బడెదరు.

క్రమ సంఖ్య	పని పేరు	కాంట్రాక్టు వ్యయం	డిపాజిటు చేయవలసిన ఎర్నెస్టు సొమ్ము	కాంట్రాక్టు కాలము	టెండరు తోపాటు టెండరు డాకుమెంటు ఖరీదు	టెండరు డాకుమెంట్లు పట్టుయికి వాని రీతులోనివో దరఖాస్తులు దాఖలు చేసికొనవలసిన ఆఖరు తేది	టెండరు డాకుమెంట్లు అమ్మకము ప్రారంభించబడగల తేది	టెండర్లు అందుకొన బడగల ఆఖరు తేదీ
1	2	3	4	5	6	7	8	9
1.	మంచిరియల్ పీటిపరపరబద్ధకము ప్రకారము 12డయామీటరు/3.7 మీటర్లు గల 2యిన్‌ఫిల్ రేషన్‌భావులను, మరియు 9డయామీటరు/2.8 మీటర్లుగల ఒక యిన్‌స్పెక్షన్ భావిని నిర్మించుట మరియు సదరు ఇన్‌ఫిల్ట్రేషన్ బావులకు మరియు పంపు హౌసు మధ్య స్టైఫన్ యేర్పాటు చేసి జాయింటింగు చేయుట.	LS	రు. 2110	4 నెలలు	రు. 11—10	17—1—72	6—1—72	20—1—72

1. స్థానులు మరియు స్పెసిఫికేషనులలో గల టెండరు డాకుమెంట్లను పొందగోరువారు సూపరింటెండింగు ఇంజనీరు, (పబ్లిక్ హెల్తు) వెస్ట్ సర్కిల్ 1—2—20, గగన మహల్ రోడ్, హైదరాబాద్—29 (ఏ.పి) వారి నుండి పనిదినములలో యేదైనను సైన తెలుపబడిన తేదీవరకు పొందవచ్చును.
2. కంట్రాక్టరు టెండరు డాకులు చేయక పోయినను లేక డిపార్టుమెంటు వారిచే వాయిదా వేయ బడినను, టెండరు డాకుమెంట్ల ఖరీదు తిరుగు జమయివ్వబడదు.
3. టెండరు డాకుమెంట్ల ఖరీదును ప్రభుత్వము వారి యే ఖజానాలోగాని, లేక స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్ నందు మరియు దాని బ్రాంచీలలోగాని యీ క్రింది అకౌంటునకు జమకట్టవలెను.
   "యు" రెమిటెన్సెస్—I రెమిటెన్సెస్ "ఇన్‌ఛేర్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పబ్లిక్ హెల్తు డివిజన్, నిజామాబాద్, టువర్డ్స్ ది కాస్ట్ ఆఫ్ టెండరు డాకు మెంట్సు అండ్ చలాన్ షుడ్ అకాంపనీ ది అప్లికేషన్.
4. ఎర్నెస్టు డిపాజిటు సొమ్ము యీ క్రింద తెలుపబడిన హెడ్‌నకు జమకట్టవలెను.
   "టి" డిపాజిట్సు అండ్ అడ్వాన్సెస్—పార్టు II—డిపాజిట్— నాన్ బేరింగ్ ఇన్‌టరెస్ట్—రెమిట్యా డిపాజిట్సు —ఎర్నెస్టు మనీ డిపాజిట్ "ఇన్ ఛేర్ ఆఫ్ ది ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పబ్లిక్‌హెల్తు డివిజన్— నిజామాబాద్.
5. టెండరు డాకుమెంట్లు వ్రయముగా మాత్రమే తెలివరీ యివ్వబడును. ఇవి పోస్టు ద్వారా పొంద గోరే యెడల, అందుకై అదనపు

ఆరోగ్యంగా వుండేం
కుకునూర దర్శకుల
డా రావు
(Covt. Regd.,
పశు పశువైద్యులు)
(గవ రణనివుణులు) సంప్ర
దింపు వేళలు: ఉ.8-1, సా.4-9.30
రాయ్ మెడికల్ హాల్
అలంకార్ టాకీస్ ఎదుట, విజయవాడ-3

పాపులర్ మూవీ మార్టు

విజయవాడ: జనవరి 3: పాపులర్ మూవీ మార్టు వారు 16-8-71 నుంచి 30-11-71 వరకు ప్రకటించిన స్కీము తాలూకు డ్రా 2-12-71 తేది సా. 3 గంటలకు శ్రీ టి. వి. ఎస్, చలపతిరావు గారి ఆధ్వర్యమున పుర ప్రముఖుల సమక్షమున డ్రా తీయబడినది. 191 బహుమతులు ప్రకటించినారు.

ఆర్థిక రంగంలో కూడా పేదరిక నిర్మూలన సాధ్యం: చవాన్ ఉద్బోధ

బొంబాయి, జనవరి 3: పాకిస్తాన్‌తో యుద్ధంలో భారతదేశం మహత్తర విజయాన్ని సాధించిందనీ, అయితే ఆర్థిక రంగంలో ఇంతకన్నా పెద్ద యుద్ధంలో మనం విజయాన్ని సాధించవలసి ఉన్నదనీ కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ అన్నారు.

విన్న పాయంకాలం జరిగిన మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు సంఘం సర్వసభ్య సమావేశంలో శ్రీ చవాన్ మాట్లాడుతూ, ప్రభుత్వము, పార్టీ వ్యవస్థ కూడా ఈ యుద్ధాన్ని జరపవలసి ఉన్నదన్నారు.

యుద్ధం అనంతరం నవభారత దేశం ఆవిర్భవించిందనీ, ప్రజలలో కొత్త ఉత్సాహం కొత్త ఆశ కలిగాయనీ శ్రీ చవాన్ అన్నారు. స్వయం పోషకత్వమైన ఆర్థిక వ్యవస్థను నెలకొల్పడానికి యీ ఆశ, ఉత్సాహాలను వినియోగించుకోవాలన్నారు.

వ్యక్తిగత దూషణలు, విభేదాలు విడనాడి, పటిష్ఠమైన సిద్ధాంతాల ప్రాతిపదికపై గల పార్టీ కార్యక్రమాలను చేపట్టవలసినదిగా ఆయన కాంగ్రెసువాదులను కోరారు.

లాభాలు, ధరలు, పారిశ్రామిక రాబడులకు సంబంధించి ఒక క్రమశిక్షణ నిబంధన వలిగి రూపొందించాలని ఎ. ఐ. సి. సి. ఆలోచిస్తున్నదని శ్రీ చవాన్ చెప్పారు.

కేంద్ర ప్రణాళికా సహాయ మంత్రి శ్రీ మోహన్‌ధారియా మాట్లాడుతూ, ప్రజోపయోగం నిమిత్తం భూములను పరిహారం చెల్లించకుండా స్వాధీనం చేసికొనేటట్లు రాజ్యాంగాన్ని సవరించాలని కోరారు. ధరలను అదుపులో పెట్టకపోతే, సోషలిజానికి అర్థం లేదన్నారు.

పెక్కెరధర పెరుగుదలను ప్రస్తావించి, యీ లాభార్జనకు లోబడిన వ్యాపారులపై నేర నిరోధక చట్టం క్రింద గాని, దేశరక్షణ నిబంధనల క్రిందగాని ఎందుకు చర్యతీసికోవలో ఆశ్చర్యకరంగా ఉన్నదన్నారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ ప్రసంగిస్తూ, ఎన్నికల అనంతరం ఏర్పడే కొత్త ప్రభుత్వం భూగరిష్ఠ పరిమితిపై శాసనాన్ని తీసుకురాగలదని చెప్పారు. ఇది పరలో భావించినట్లుగా, ఇప్పుడు తామందీనికి సంబంధించి ఆర్డినెన్సును జారీచేయడంలేదని చెప్పారు.

యుద్ధంలో విజయాన్ని కాంగ్రెస్‌పార్టీ గెలుపు కోసం వాడుకోరాదు

ప్రధానికి గోరే ప్రభృతుల విజ్ఞప్తి

బొంబాయి, జనవరి 3: భారత్—పాకిస్తాన్ యుద్ధంలో జాతికి లభించిన విజయాన్ని రానున్న ఆసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెసు పార్టీకి విజయం సంపాదించడం కోసం పొంతానికి వినియోగించుకోవద్దని సోషలిస్టు నాయకులు శ్రీ ఎస్. జి. గోరే, శ్రీ మధులిమాయేలు నిన్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి విజ్ఞప్తి చేశారు.

సాయుధ పోరాటంలో సంభవించిన విజయం, బంగ్లాదేశ్ అవతరణ అనేవి దేశ ప్రజలందరూ, అన్ని పార్టీలు కలిసి చేసిన కృషిఫలితమని ఈ ఫలితాన్ని రానున్న ఆసెంబ్లీ ఎన్నికలలో ఒకే ఒకపార్టీ గెలుపు కోసం స్వార్థంతో వినియోగించుకోరాదని వారు అన్నారు.

"యుద్ధంలో గెలుపొందాము. ఇప్పుడు ఆర్థిక సమస్యలను పరిష్కరించడం ద్వారా శాశ్వత శాంతిని సాధించాలి" అని శ్రీ గోరే చెప్పారు. శివాజీ పార్కులో జరిగిన సభలో శ్రీ గోరే, శ్రీ మధులిమాయే ప్రసంగించారు.

1965 భారత్ పాక్ సంఘర్షణలోను మొన్నటి పద్నాలుగు రోజుల యుద్ధంలోను నేవీ కమాండర్ గౌతమ్‌కు మహావీర్‌చక్ర అవార్డు లభించింది. ఇటీవల భారత నౌకాదళానికి ఎయిర్ మార్షల్ పి. సి. లాల్ ఒక అగ్ర విమాన స్థావరంలో ఆయన్ను అభినందించారు.

లంచగొండి, అవినీతి నేరస్తులకు శిక్షలు

న్యూఢిల్లీ, జనవరి 3: 32 అవినీతి కేసులలో గెజిటెడ్ ఆఫీసర్లు, 22 మంది నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, 14 మంది ప్రయివేట్ వ్యక్తులకు నవంబర్ నెలలో కేంద్ర నేర పరిశోధన శాఖవారు శిక్షలు వేయించారు.

కొన్ని కేసులలో కారాగార వాస శిక్షలు విధింపబడటమే కాక, మొత్తం 47,790 రూపాయల జరిమానాలు విధింపబడినవి.

నవంబర్ నెలలో యీ శాఖ 25 కేసులలో దర్యాప్తు ప్రారంభించింది.

ఏజెంటు కావలెను

ఈ క్రింది ఊళ్లలో ఆంధ్రపత్రిక దినపత్రిక, సచిత్ర వారపత్రిక, మరియు భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు సూపర్ వైజర్లు కావలెను.

ఊరు		జిల్లా
పిఠాపురం	—	తూర్పుగోదావరి
ద్వారపూడి	—	"
యానాం	—	"
సందిదెలుగు	—	గుంటూరు
కనూరు	—	పశ్చిమగోదావరి
బాదంపూడి	—	"

సేల్సుమేనేజరు, ఆంధ్రపత్రిక

తల నొప్పా?
అనాసిన్

నొప్పి నివారణకు మేలైనది. ఎందువలనంటే అది బలీయమైనది మరియు సురక్షితమైనది.



ఓలింపియన్ షుట్ దార్ ఆలగాడు నెవిల్ రిసెంటా అనాసిన్ వాడకందాడు. 'నేను ఎల్లప్పుడూ అనాసిన్ దగ్గర ఉంచుకుంటాను', అని అతను అంటాడు.

నొప్పి నివారణకు ఎందువలనంటే ప్రపంచమంతటా ఎక్కువ మంది డాక్టర్లు సిఫారసు చేసే కారా నివారక పదార్థాలు అనాసిన్ ఎక్కువగా కలిగియున్నది. అందువలనే అనాసిన్ భారతంనుంచి వత్యర నివారణ కలిగిస్తుంది.

సురక్షితమైనది. ఎందువలనంటే అనాసిన్ డాక్టరు ఇచ్చే మందుల మిశ్రమం వంటిది. మీరు దానిని సురక్షితంగా పిల్లలకు గూడా ఇవ్వవచ్చును. అన్ని మందుల విషయంలో వలె, మీ పిల్లలకు దీని సరియైన మోతాదు కోసం మీ డాక్టరును సంప్రతించండి.

జలుబు మరియు ఫ్లూ వలన కలుగు నొప్పులకు, తలనొప్పి, వరుం నొప్పి, కండరాల నొప్పులకు మరియు సంటి నొప్పికి బాగా పనిచేస్తుంది.

అనాసిన్
భారతదేశపు ఎక్కువ జనప్రియమైన నొప్పి నివారిణి
Regd. User of TM: Geoffrey Manners & Co. Ltd.

4 విధాలుగ పని చేస్తుంది

ఉతికే బిళ్ల డెటర్జెంట్ శక్తితో నిండినది

డెట్ డెటర్జెంట్ ఉతికే బిళ్ల
సబ్బు కంటె 50% ఎక్కువ బట్టలను ఎక్కువ తెల్లగా ఉతుకుతుంది —మంచి నీళ్లు లేక ఉప్పు నీళ్లతో

Shilpi HPMA-45/70 TS

1972 తో టాప్‌హిట్!
గూఢచారిగా శోభనబాబు
బాండ్‌గరత్‌గా వాణిశ్రీ
పోటీపడినటించిన
గొప్ప సస్పెన్స్ థ్రిల్లర్!

పాకిస్తాన్‌లో త్వరలో భూ సంస్కరణల అమలు

కార్మిక సమస్యలపై సమగ్ర విధానం తయారీ: కరాచీ సమావేశంలో ముఖ్యమైన నిర్ణయాలు

న్యూఢిల్లీ, జనవరి 3: పాకిస్తాన్‌లోని కీలక పరిశ్రమలను, భారీ పరిశ్రమలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొంటున్నట్లు పాక్ అధ్యక్షుడు శ్రీ భుట్టో చేసిన ప్రకటన, పశ్చిమ పాకిస్తాన్‌లోని నాలుగు రాష్ట్రాల గవర్నర్లతో ఆయన నిన్న కరాచీలో నాలుగు గంటలపేపు సమాలోచనలు జరిపిన అనంతరం వెలువడింది.

కరాచీ సమావేశంలో దేశ ఆర్థిక పరిస్థితులను సర్వాలోకనం చేశారని, ధరల పెరుగుదలను నిరోధించడానికి, భూసంస్కరణలను ప్రవేశపెట్టడానికి, కార్మిక సమస్యలకు సంబంధించి సమగ్ర విధానాన్ని అమలు జరపడానికి ఉద్దేశించిన పెక్కు ముఖ్యమయిన నిర్ణయాలను తీసుకొన్నట్లు రేడియో పాకిస్తాన్ తెలియజేసింది.

సమావేశం అనంతరం విడుదలయిన పత్రికా ప్రకటనను రేడియో ఉటంకిస్తూ చక్కెర, గోధుమపిండి వంటి కొన్ని నిత్యావసర వస్తువులను వర్తకులు ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారని వినియోగ వస్తువుల కృత్రిమ కొరతకు కారణభూతమయిన రవాణా సౌకర్యాల లోటును నివారించడానికి రక్షణ మంత్రిత్వశాఖ వారు వీలయినంత త్వరలో ప్రయివేట్ యాజమాన్యానికి చెందిన ట్రక్కులను రంగంలోకి దింపగలరని వివరించింది.

భూస్వాములు, కౌలుదార్ల మధ్య వివాదాలను పరిష్కరించడం కోసం రాష్ట్రాల గవర్నర్ల అభిప్రాయాలను తెలుసుకొన్న తర్వాత భూ సంస్కరణలను అమలు జరపాలని కరాచీ సమావేశం నిర్ణయించినట్లు రేడియో తెలిపింది.

కార్మిక సమస్యలకు సంబంధించి సమగ్రమైన విధానాన్ని త్వరలో ప్రకటిస్తారు. లాకౌట్‌లను ఇదివరకే నిషేధించారు. దేశంలో మామూలు ఆర్థిక పరిస్థితులను పునరుద్ధరించడానికి ఉత్పత్తిని పెంచడంలో కార్మికులు సహకరించగలరని కరాచీ సమావేశం ఆశాభావాన్ని వెలిబుచ్చింది.

గుత్తాధిపత్య నివారణకు చర్యలు

ఆర్థిక సంపద కేంద్రీకృతం కాకుండా చేయడానికి గుత్తాధిపత్యాన్ని నివారించడానికి అనుచిత చట్టా వ్యాపారాన్ని నిరోధించడానికి ఉద్దేశించి పాకిస్తాన్ ప్రభుత్వం కొన్ని నిబంధనలను ప్రకటించింది. ఈ నిబంధనల ప్రకారం సంస్థలు, వ్యక్తులు ఇతరులు 15 రోజులు రోగా గుత్తాధిపత్య అదుపు వ్యవస్థ వద్ద నమోదు చేయించుకొనవలసి వున్నది. ఇలా చేయనివారికి లక్ష రూపాయలవరకు జరిమానా విధించారు.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు: ఉ. 7.05 మ. 12.30 సా. 7.05
ఆంగ్లంలో వార్తలు: ఉ. 7.02. 8.10, 9.02 మ. 2.00. సా. 6.00 రా. 9.00.

బుధవారం జనవరి 5

హైదరాబాద్—ఎ
(405.4 మీ)

విశాఖపట్నం:— 322.6 మీ
కడప:— 333.3 మీ
సా:— 5.30 నుండి రా:— 10.30 వరకు.

ఉ:— 6.00 వందేమాతరం 6.04 మంగళధ్వని 6.10 భక్తిరంజని 6.40 సూక్తి ముక్తావళి 6.45 గానసుధ 7.15 వయోలిన్ 7.45 నగరవాణి 8.30 త్యాగరాజ ఆరాధనోత్సవం.

మ:— 12.05 చిత్రసీమ 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 వయోలిన్ 1.30 మహిళాసమాజం.

సా:— 5.30 విజయవాడవారి 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామసీమలు 7.00 అనగనగ 7.15 ఇల్లూ వాకిలి 7.30 చిత్రసీమ 7.45 మంచిరం 8.15 గాత్రం 9.15 చిత్రసీమ 9.45 త్యాగరాజ ఆరాధనోత్సవం 11.00 జనగణమన.

హైదరాబాద్—బి
(217.4 మీ)

ఉ:— 6.30 వందేమాతరం 6.40 ఈశ్వర అల్లాతేరేనం 7.05 యువవాణి 7.50 తరుణ తరంగిణి 8.00 కర్ణాటక సంగీతం 8.20 చిత్రసీమ 8.35 ఫిల్మిగానే 9.00 ఫిల్మిగానే.

మ:— 2.00 జనవరాజ రాజగురు 2.20 ఫిల్మిగానే 2.30 హిందూస్థానీ సంగీతం.

సా:— 5.30 హిందూస్థానీ సంగీతం 5.45 ఫిల్మిగానే 6.40 మన యువశాస్త్రజ్ఞులు 7.05 పాశ్చాత్య సంగీతం 7.20 పల్లెపట్టు 7.50 దినవీధి 8.35 సుగం సంగీత్ 9.00 ఫిల్మిగానే 10.30 జనగణమన.

విజయవాడ
(357.1 మీ)

విశాఖపట్నం:— 322.6 మీ
ఉ:— 6.00 నుండి 9.00 వరకు
మ:— 11.45 నుండి 2.30 వరకు

ఉ:— 5.55 వందేమాతరం 6.04 భక్తిరంజని 6.40 సూక్తి ముక్తావళి 6.45 పాలం పనులు 6.55 గేయాలు 7.15 వేణువు 8.20 వాద్య సంగీతం 8.30 త్యాగరాజ ఉత్సవం.

మ:— 11.45 చిత్రతరంగిణి 12.05 రామ్ నారాయన్ 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 పనిడి పంటలు 1.20 చిత్రతరంగిణి 1.30 మహిళా సమాజం 2.10 వేణువు.

సా:— 5.30 జలిజేపల్లి రామకృష్ణశాస్త్రి 5.55 స్థానిక ప్రకటనలు 6.15 లలిత సంగీతం 6.30 మధురవాణి 6.45 వెలుగుబాట 7.15 పంటనీడలు 7.45 నాటిక 8.15 పురాణేతిహాస 8.30 లలిత సంగీతం 9.15 ఉభయ కుశలోపరి 9.45 త్యాగరాజ ఉత్సవం 11.00 జనగణమన.

మద్రాస్—ఎ
(416.7 మీ)

ఉ:— 4.45 వందేమాతరం 5.00 రామ 43 సాయంత్రం 6.04 గోదాస్తుతి 6.35 సంగీతామృతం 7.30 నేటి వివర్తనం 7.45 వాద్య సంగీతం 8.00 త్యాగరాజ దివ్యనామ కీర్తనలు 8.30 త్యాగరాజ ఆరాధనోత్సవం

సా:— 2.00 ప్రత్యేక కార్యక్రమాలు 12.04 వయోలిన్ 12.50 పల్లెపై 1.00 శ్రీలంక 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి 2.10 పాటశాలలకు 2.30 గాత్రం 3.24 పల్లెపై.

సా:— 5.00 వాద్య సంగీతం 5.04 గాత్రం 6.30 త్యాగరాజ ఆరాధనోత్సవం 7.25 వాద్యోపకరణ 8.04 నాటిక 8.30 చిత్రగానం 9.15 రూపకం 9.30 త్యాగరాజ ఆరాధనోత్సవం 11.04 జనగణమన.



ఆరోగ్యాన్ని పెల్లు బికింపజేయుటకు ద్రాక్షోవిన్ స్పెషల్ కన్న అత్యుత్తమమైనది లేదు.
ద్రాక్షోవిన్ ఆకలిని పుట్టించును. జీర్ణశక్తిని వృద్ధి చేయును, శక్తి నిస్తుంది, సుఖనిద్ర పెంపొందింపజేయును.
ద్రాక్షోవిన్ స్పెషల్ యొక్క ప్రతి గ్రుక్కలోను ఆరోగ్యముంది.

ధూతపాపేశ్వర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, పన్వేల్, బొంబాయి.

Ratan Batra/Ad.-DITEL.08

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3
Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667 & 5226